## ఉన్నట్టుండి కోట్లాది రూపాయలు జమ

బెంగళూరు,అక్టోబర్10(నిజం చెపుతాం) ఎవరి బ్యాంకు ఖాతాలో అయినా ఉన్నట్టుండి, వారికి తెలియకుండానే నగదు జమ అయితే ఆశ్చర్యం కలుగుతుంది. ఆ విధంగా కోట్లాది రూపాయలు బ్యాంకు అకౌంట్ లో పడితే భయం కూడా కలుగుతుంది. బెంగళూరుకు చెందిన ఓ మహిళకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ప్రభాకర్ అనే వ్యక్తి బెంగళూరులో ఐఐఎంలో కాఫీ షాప్ నిర్వహిస్తున్నారు. ఆయన భార్యకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతా ఉంది.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


## 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు

హైదరాబాద్,అక్టోబర్10(( నిజం చెపుతాం

మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది.


సూర్యాపేట | శుక్రవారం | 11-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 251 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# ముంబయిలో అధికారిక లాంఛనాలతో రతన్ టాటా అంత్యక్రియలు....



ముంబయి,అక్టోబర్10,(నిజం చెపుతాం) ఆదర్శ పారిశ్రామిక దిగ్గజం, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. ప్రజల సందర్శన కోసం టాటా పార్థివదేహాన్ని ఆయన నివాసం నుంచి ఎన్‌సీపీఏ గ్రౌండ్స్ కు తరలించారు.అనంతరం గురువారం సాయంత్రం అక్కడ్నుంచి వర్లీ వరకు కొనసాగిన అంతిమయాత్రలో భారీ సంఖ్యలో వందలాది మంది ప్రముఖులు, వేలాది మంది అభిమానులు పాల్గొన్నారు.వర్లీ శ్మశానవాటికలో రతన్ టాటా పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తి చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించింది. అయితే, రతన్ టాటా పార్సీ మతస్థుడైనప్పటికీ.. ఎలక్ట్రిక్ విధానంలో అంత్యక్రియలు పూర్తి చేశారు. రతన్ టాటా బుధవారం అర్ధరాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే.కాగా, పార్సీల అంత్యక్రియలు హిందూ, ముస్లింల మాదిరి కాకుండా భిన్నంగా ఉంటాయి. మానవ శరీరాన్ని ప్రకృతి బహుమతిగా వారు భావిస్తారు. అందుకే శరీరాన్ని ప్రకృతిక తిరిగి ఇచ్చే సంప్రదాయాన్ని పాటిస్తారు. దహనం, ఖననం చేయడం వల్ల ప్రకృతి వనరులైన నీరు, గాలి, అగ్ని కలుషితం అవుతాయని జొరాస్ట్రియన్ల విశ్వాసం. అందుకే వారు ప్రత్యేక విధానంలో అంత్యక్రియలు చేస్తారు. అంత్యక్రియలకు ముందు పార్సీ సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు చేస్తారు.అనంతరం పార్థివదేహాన్ని అంత్యక్రియల కోసం నిర్దేశించిన ప్రత్యేక ప్రదేశానికి తీసుకెళ్తారు. దాన్ని టవర్ ఆఫ్ సైలెన్స్ లేదా దఖ్మా అని పిలుస్తారు. రాబందులు వచ్చి తినేందుకు వీలుగా ఆ ప్రదేశంలో పార్థివదేహాన్ని ఉంచుతారు. ఈ మొత్తం పద్ధతిని దోఖ్ మేనాశీనిగా పేర్కొంటారు. మన దేహం ప్రకృతి నుంచి వచ్చింది అలాగే తిరిగి ఐక్యమవ్వాలనేది వీరి ఆశయం కావడం గమనార్హం.అయితే, పార్సీల సంప్రదాయం ఇలా ఉన్నప్పటికీ.. మారుతున్న పర్యావరణ పరిస్థితులు, రాబందుల సంఖ్య బాగా తగ్గిపోవడం వంటి సమస్యల కారణంగా దఖ్మా పద్ధతిని అనుసరించడం వారికి అసాధ్యంగా మారింది. దీంతో సోలార్ లేదా విద్యుత్ విధానంలో దహన వాటికల్లోనే పార్సీలు అంత్యక్రియలు నిర్వహిస్తున్నారు. నీరు, అగ్ని, నేల కాలుష్యం కాకుండా జొరాష్ట్రియన్ నియామాలకు అనుగుణంగా అంతిమ సంస్కారాలు కొనసాగిస్తున్నారు. రతన్ టాటా అంత్యక్రియలు కూడా కూడా ఈ విధానంలో జరిగాయి. రతన్ టాటా అంత్యక్రియల్లో పార్సీలతోపాటు అన్ని మతాల గురువులు ప్రార్థనలు చేయడం గమనార్హం.



## వన్ నేషన్ వన్ ఎలక్షన్... ప్రణాళికను రద్దు చేయాలి

- కేరళ అసెంబ్లీ కీలక తీర్మానం...
- ఖర్చులు తగ్గించేందుకు, సులభతరమైన పాలన కోసం ఇతర మార్గాలు ఉన్నాయని సూచన

కేరళ,అక్టోబర్10(నిజం చెపుతాం) వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రణాళికను రద్దు చేయాలంటూ కేరళ అసెంబ్లీ... కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేరళ అసెంబ్లీ గురువారం ఓ తీర్మానాన్ని ఆమోదించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ తరఫున ఆ రాష్ట్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ఎంబీ రాజేశ్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదన అప్రజాస్వామికమని కేరళ అసెంబ్లీ ఆరోపించింది. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. కాగా, ఈ ప్రతిపాదన దేశంలోని సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని తీర్మానంలో పేర్కొన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా దేశంలోని సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వైవిధ్యాలను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందన్నారు.ఖర్చులను తగ్గించడానికి, సులభతరమైన పాలనను నిర్ధారించడానికి ఇతర సులభ మార్గాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ప్రధానమైన సమాఖ్య నిర్మాణాన్ని నాశనం చేయడం, ప్రజల హక్కులను సవాల్ చేయడం, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక స్వపరిపాలన హక్కులను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదన ఉందని విమర్శించారు.

# చెరువుల పునరుజ్జీవం కోసం.... హైడ్రా చర్యలు తీసుకుంటోంది

## హైడ్రా కమిషనర్ రంగనాథ్

- పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి వంటిదన్న రంగనాథ్
- పట్టణీకరణతో చెరువులు ప్రభావాన్ని కోల్పోయాయన్న హైడ్రా కమిషనర్
- బెంగళూరులో చెరువుల పునరుద్ధరణను రంగనాథ్‌కు వివరించిన లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా



హైదరాబాద్,అక్టోబర్10,(నిజం చెపుతాం) చెరువుల పునరుజ్జీవం కోసం హైడ్రా అన్నిరకాల చర్యలు తీసుకుంటోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవం కల్పిస్తామని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి వంటిది అన్నారు. తాగు, సాగు నీరు అందించే చెరువులు... పట్టణీకరణతో ప్రాభవాన్ని కోల్పోయాయన్నారు. నీళ్లు లేకుండా ఉన్న వాటిని ఎలా మంచి చెరువులుగా మార్చారో ఆనంద్ మల్లిగవాడ్... రంగనాథ్‌కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. బెంగళూరులో 35 చెరువులను పునరుద్ధరించిన విధానాన్ని వివరించారు. తక్కువ వ్యయంతో బెంగళూరులో చెరువులకు పునరుజ్జీవం కల్పించినట్లు చెప్పారు.చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కాలనీ, బస్తీ వాసులు, స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి చెరువులను పునరుద్ధరిస్తామన్నారు.ఇదిలా ఉండగా, బెంగళూరులో మురుగుతో...ఎన్నో చెరువులు కనుమరుగయ్యాయని, మిగిలి ఉన్న చెరువులు కూడా మురికి కూపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని హైడ్రా కార్యాలయంలో 'లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా' ఆనంద్ మల్లిగవాడ్‌తో ఆయన భేటీ అయ్యారు. అనంతరం మాట్లాడుతూ...



## వీధుల్లో పని చేసేందుకు కూడా సిద్ధమే

- ప్రజల సానుభూతి కోసమే ఆప్ డ్రామాలు ఆడుతోందని బీజేపీ విమర్శ
- ఆమ్ ఆద్మీ పార్టీకి కార్లు, బంగ్లాలు అవసరం లేదన్న సీఎం అతిశీ

న్యూ ఢిల్లీ,అక్టోబర్10,(నిజం చెపుతాం) తాను, ఆమ్ ఆద్మీ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు అవసరమైతే వీధుల్లో పని చేయడానికి కూడా సిద్ధంగా ఉంటామని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ అన్నారు. తమ పార్టీ... బంగ్లాలు, కార్ల కోసం రాజకీయాలు చేయదన్నారు. అవసరమైతే తమ పార్టీ వీధిల్లో నుంచే పని చేస్తుందన్నారు. అతిశీ అధికారిక నివాసానికి అధికారులు సీల్ వేసి, ఆమె వస్తువులను తరలించినట్టు ఆప్ ఆరోపిస్తోంది.ఈ నేపథ్యంలో అతిశీ తన వస్తువులు ఉన్నచోట కూర్చొని ఫైల్స్‌పై సంతకాలు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను ఆమ్ ఆద్మీ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేసింది. ఇలాంటి ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజల్లో సానుభూతి కోసం ఆమ్ ఆద్మీ పార్టీ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు.ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు చెబుతున్నట్లుగా ఫ్లాగ్ స్టాఫ్ రోడ్డులోని బంగ్లా ఢిల్లీ సీఎం అధికారిక నివాసం కాదన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ సచివాలయంలోని తన ఛాంబర్ నుంచి పని చేయాలని, కానీ ఇలా ఖాళీ పెట్టెలతో ఉన్నచోట ఫైళ్లపై సంతకాలు పెట్టడం, వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం దారుణమని బీజేపీ మండిపడింది.బీజేపీ వ్యాఖ్యలపై అతిశీ స్పందించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించలేమనే ఉద్దేశంతో బీజేపీ భవనాలు ఖాళీ చేయించే కుటిల యత్నాలకు పాల్పడుతోందని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి రెండంకెల సీట్లు కూడా రావన్నారు. తమ పార్టీని చీల్చేందుకు గతంలో బీజేపీ చేసిన ప్రయత్నం విఫలమైందన్నారు. తమ పార్టీ నేతలను జైళ్లకు పంపినా బీజేపీకి ఫలితం దక్కలేదన్నారు. బీజేపీ బంగ్లాలు, కార్లను ఎంజాయ్ చేయవచ్చని, తాము మాత్రం ఢిల్లీ ప్రజల మనసులు గెలుచుకుంటామన్నారు.



## తమిళనాడు సీఎం స్టాలిన్ కుటుంబంలో విషాదం

తమిళనాడు,అక్టోబర్10,(నిజం చెపుతాం) తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుటుంబంలో విషాదం నెలకొంది. సీఎం స్టాలిన్ బావ మురసోలి సెల్వమ్ కన్నుమూశారు. ఆయన బెంగళూరులో తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో, సీఎం స్టాలిన్, ఆయన తనయుడు, డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ బెంగళూరు వెళ్లారు. మురసోలి సెల్వమ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. 85 ఏళ్ల మురసోలి సెల్వమ్ గతంలో తమిళ దినపత్రిక మురసోలికి ఎడిటర్ గా వ్యవహరించారు. మురసోలి పత్రిక డీఎంకే పార్టీ అధికారిక గొంతుకగా పేరుపొందింది. సెల్వమ్... డీఎంకే వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి కరుణానాధికి మేనల్లుడు. సెల్వమ్... కరుణానిధి కుమార్తెనే వివాహం చేసుకున్నారు. అంతేకాదు, సెల్వమ్... కేంద్ర మాజీ మంత్రి మురసోలి మారన్ కు తమ్ముడు. మురసోలి సెల్వమ్ ఇవాళ బెంగళూరులో గుండెపోటు కారణంగా మృతి చెందారు.

## ఆర్టీసీ "స్పెషల్" దోపిడీ - 50 శాతం ఛార్జీల పెంపు..

హైదరాబాద్,అక్టోబర్10,(నిజం చెపుతాం) దసరా, బతుకమ్మ పండుగల వేళ ఆర్టీసీ ప్రయాణీకుల జేబులను ఖాళీ చేస్తోంది. పెద్ద పండుగ వేళ పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సొంత ప్రాంతాలకు వెళ్తారు. రద్దీ సైతం ఎక్కువగా ఉంటుంది.దీనిని సొమ్ము చేసుకునేందుకు ఆర్టీసీ ప్రయత్నిస్తోంది. పండుగ వేళ ప్రయాణీకుల కోసం స్పెషల్ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిస్తూనే..వాటిల్లో 50 శాతం మేర అదనపు ఛార్జీలను వసూలు చేస్తోంది. దీని పైన ప్రయాణీకులు ప్రభుత్వం..ఆర్టీసీ పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అదనపు ఛార్జీలుతెలంగాణ ఆర్టీసీ ప్రయాణీకులు పండుగ వేళ భారీ షాక్ ఇచ్చింది. గత ఏడాది దసరా వేళ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినా.. సాధారణ ఛార్జీలనే వసూలు చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని ప్రభుత్వం చెబుతోంది. ఈ సమయంలో దసరా పండుగ వేళ ఆర్టీసీ ప్రకటించిన అదనపు బస్సుల్లో 50 శాతం మేర అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నారు. టికెట్ బేసిక్ ధరలో ఆర్టీసీ 50 శాతం పెంచింది. దీంతో ఛార్జీలు భారీగా పెరిగాయి.







# మిర్యాలగూడ లో గుర్తు తెలియని వృద్ధురాలి మృతి - పోలీసుల విజ్ఞప్తి



మిర్యాలగూడ: అక్టోబర్ 10 (నిజం న్యూస్). పై ఫోటోలో కనిపిస్తున్న సుమారు 65 ఏళ్ల వయస్సు గల వృద్ధురాలు కొంతకాలంగా బస్టాండ్ పరిసరాల్లో భిక్షాటన చేస్తూ ఉండేది. గత నెల 27వ తేదీ నాడు ఆమె అకస్మాత్తుగా అస్వస్థతకు గురై అపస్మారస్థితిలో పడిపోయింది. చుట్టుపక్కల ఉన్న వారు 108 అంబులెన్స్ కు సమాచారం అందించి, ఆమెను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరుసటి రోజు ఆమె మృతి చెందింది.ప్రస్తుతం ఆమె మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి మార్చురీ లో ఫ్రీజర్ లో ఉంచారు. ఈ వృద్ధురాలి గురించి ఏవైనా సమాచారం తెలిసిన వారు తక్షణం కింద పేర్కొన్న ఫోన్ నంబర్లకు తెలియజేయగలరు:సి.ఐ మిర్యాలగూడ 2టౌన్ పోలీస్ స్టేషన్: 8712670150 ఎస్.ఐ మిర్యాలగూడ 2టౌన్ పోలీస్ స్టేషన్: 9966498185ఇట్లుఎస్. హెచ్.ఓ మిర్యాలగూడ %××% టౌన్ పోలీస్ స్టేషన్

# సర్పంచ్ ఎన్నికలకు మేనిఫెస్టోను విడుదల కొడారి లత మల్లేష్...



తుర్కపల్లి,అక్టోబర్ 10(నిజం చెపుతాం) :

ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గురువారం తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో రాబోవు సర్పంచ్ ఎన్నికలకు మేనిఫెస్టోను విడుదల చేశారు యువ నాయకురాలు కొడారి లత మల్లేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో గ్రామ ప్రజలందరికీ త్రాగునీరు ఉచిత సౌకర్యాన్ని కల్పిస్తామని ,కులాలకు అతీతంగా చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాల కోసం అవసరమయ్యే ఫ్రీజర్ బాక్స్, వైకుంఠ రథం, వాటర్ ట్యాంకర్ ను ఉచితంగా అందజేస్తామని, ప్రతి ఇంటికి ఇంటి పన్నును మినహా ఇస్తామని, ఎవరైనా చనిపోతే మృతుని కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని, ఏ కుటుంబంలోనైనా ఆడపిల్ల జన్మిస్తే 5000 ఆర్థిక సహాయం ఇస్తామని, కుటుంబంలో ఆడపిల్ల పెండ్లికి ఆడపరచు కానుకను అందజేస్తామని, గ్రామంలో వేరువేరు కులాలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని, నిరుద్యోగ ఆడపడుచుల కోసం నిరంతర 30 కుట్టుమిషన్లతో ట్రైనింగ్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, పాఠశాలల అభివృద్ధి కోసం కాలానికి అనుగుణంగా పిల్లలకు పుస్తకాలు, సాంకేతిక పరిజ్ఞానం కోసం అవినీకరణ పరికరాలను ఏర్పాటు చేస్తామని, ముదిరాజ్ ముద్దు బిడ్డలకు చేపలు పెంచుకోవడానికి చెరువుల పైన పూర్తి అధికారం కల్పిస్తామని, గ్రామంలో మిగిలి ఉన్న దేవతల గుడిల నిర్మాణంతోపాటు ప్రతి ఏడాది బోనాలు, బతుకమ్మ పండుగలను ఘనంగా నిర్వహిస్తామని, గ్రామంలో అండర్ డ్రైనేశ్వర్ కూడిన సీసీ రోడ్లు పూర్తిచేసి, గ్రామ పరిధిలో నిరంతర బస్తీ దావకాన, గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



రాజాపేట, అక్టోబర్ 10 (నిజంచెపుతాం)

ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై అంగరంగ వైభవంగా కొనసాగుతున్న పూల పండుగ వేడుకలు గురువారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు వాడ వాడన ఘనంగా ఏర్పాటు చేశారు. ఆడబిడ్డలు తల్లి గారి ఇంటికి చేరుకోగా, ఉద్యోగ, ఉపాధి కోసం పట్టణాలకు వెళ్ళిన వారు స్వగ్రామానికి చేరుకున్నారు. మండల కేంద్రంలోని మార్కెట్లో వెలిసిన పూల దుకాణాల వద్ద మహిళల సందడినెలకొంది. మరోవైపు బట్టల షాపులు, కంగన్ హాల్, కిరాణం షాపులో రద్దీ కనిపించింది. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో చెరువులు,కుంటల వద్ద బతుకమ్మనిమజ్జనానికి ఏర్పాటు చేశారు.పారిశుద్ధ్య పనులు చేపట్టి ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేశారు.

## మిర్యాలగూడలో డీఎస్పీ రాజశేఖర్ రాజు చేతుల మీదుగా నేరేడుకొమ్ము మీనా ఘన సన్మానం



మిర్యాలగూడ అక్టోబర్ 10 (నిజం న్యూస్)

మిర్యాలగూడ, శాంతినగర్కు చెందిన నేరేడుకొమ్ము మీనా ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో బీసీ ఏ విభాగంలో స్కూల్ అసిస్టెంట్ హిందీ మరియు లాంగ్వేజ్ పండిట్ హిందీ ఉపాధ్యాయురాలిగా మొదటి ర్యాంకు సాధించి, మహిళలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా, ఈరోజు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆమెను ఘనంగా సన్మానించారు.మీనా తన విజయానికి ప్రధాన కారణాలు అత్తమామల ప్రోత్సాహం మరియు తన లక్ష్య సాధనకు కట్టుబాటుగా ఉన్న తన తపన అని తెలిపారు. 2007లో నగేష్తో వివాహం అనంతరం, భర్త ప్రోత్సాహంతో డిగ్రీ పూర్తి చేసి హిందీ పండిట్ పట్టా పొందారు. 2011లో టెట్ రాసి అర్హత సాధించి, 2012 డీఎస్సీ లో ఒక్క మార్కుతో ఉద్యోగాన్ని కోల్పోయినప్పటికీ, పోటీ పరీక్షల్లో లక్ష్యం సాధించాలనే ఆత్మవిశ్వాసంతో 2017లో కేజీబీవీ సీఆర్ టీగా ఎంపికై తిరుమలగిరిసాగర్లో పనిచేశారు.ఈ కార్యక్రమంలో, డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆమె సాధనను ప్రశంసిస్తూ, ఇతర మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన మీనా పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు.

# శ్రీ దుర్గామాత నవరాత్రుల సందర్భంగా ఘనంగా చండీయాగం



మోటకొండూరు: అక్టోబరు 10(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో స్థానిక హనుమాన్ దేవస్థానం వద్ద శ్రీ దుర్గా మాత దేవి నవరాత్రోత్సవంలో భాగంగా నేడు చండీయాగాని నిర్వహించడం జరిగింది. అశేష భక్తజన మధ్య ఈ యాగాన్ని వేద బ్రాహ్మణ పురోహితుల మంత్రాలతో నిర్వహించడం జరిగింది. ఈ చండీయాగంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్,మోటకొండూరు గ్రామ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత,బాల్ద పాండు,భూమండ్ల సత్యనారాయణ,బుగ్గ కుమార్,మరుమాములా సదాశివుడు,బుగ్గ దానయ్య,మాలధారణ భక్తులు,హనుమాన్ యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ లోని శ్రీ దుర్గా మాత వద్ద ప్రత్యేక పూజలు



అన్నప్రసాద కార్యక్రమం

చౌటుప్పల్,అక్టోబర్ 10(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి స్థానిక హనుమాన్ నగర్ లో శ్రీ దుర్గా మాత శరన్నవ రాత్రులు నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం రోజున హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాతకు ఘనంగా పూజలు జరిపారు.అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు తడక అమర్,పబ్బు వినోద్ గౌడ్,చప్పిడి హరీష్ రెడ్డి,ఉడుత శ్రీకాంత్,సోను నాయక్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చప్పిడి శ్రీనివాస్ రెడ్డి,కాసోజు గోవర్ధన చారి,కట్టే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

మిర్యాలగూడ అక్టోబర్ 10 (నిజం న్యూస్)

తెలంగాణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఎనిమిది రోజుల పాటు ఒక్కో పేరుతో బతుకమ్మను పేర్చి ఆడిపాడిన ఆడపడుచులు, పిల్లలు ఈరోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన పండుగ ఈరోజు సద్దుల బతుకమ్మతో ముగిశాయి.తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన, అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు, వెలుగు నింపాలని కోరుకుంటున్నాని తెలుపుతూ ఆడబిడ్డలందరికీ లింగంగౌడ్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతినగర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ



మిర్యాలగూడ అక్టోబర్ 10 (నిజం న్యూస్)

శాంతినగర్ లో ఘనంగా జరిగిన సద్దుల బతుకమ్మ పండుగలో కాలనీ నివాసులు మరియు మారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బీసీ సంఘం జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి మరియు సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. రంగురంగుల పూలతో ఈ పండుగను ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ మహిళల శక్తిని మరియు సహనాన్ని ప్రతిబింబిస్తుంది,” అని తెలియజేశారు.అంతేకాక, బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను మరియు విశిష్టతను వివరించి, మహిళల కోసం ఇలాంటి పండుగలు జరుపుకోవడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వారు అన్నారు. “తెలుగింటి ఆడపడుచులు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు,” అని అన్నారు.ఈ పండుగ ఆడపడుచులకు బహుమతులు అందించడం ద్వారా వారి వ్యక్తిత్వాన్ని ఉల్లాసంగా భావించడానికి, భవిష్యత్తులో వారి ప్రగతిని దృష్టిలో ఉంచుకొని మేము ఇవి జరుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమం మహిళా శక్తిని, సాంస్కృతిక పరిమితులను పండుగ మనోహరతలో కట్టి ఉంచడానికి ప్రత్యేకంగా జరుగుతుంది.

## ఘనంగా కాంగ్రెస్ నేత ప్రసాద్ జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట,అక్టోబర్10 (నిజంచెపుతాం) కాంగ్రెస్ సీనియర్ నేత కాంటెస్టూడు సాధువెల్లి సర్పంచ్ సుంకే ప్రసాద్ జన్మదిన వేడుకలు గురువారం.ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయ ప్రాంగణంలోని శ్రీ దుర్గా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు



అన్న ప్రసాద కార్యక్రమం

చౌటుప్పల్,అక్టోబర్ 10(నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రం శ్రీ మార్కండేయ నగర్ లోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గా భవాని అమ్మవారు 35వ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అన్న ప్రసాద పోషకులు తిరందాసు జగన్నాథం, తిరందాసు వెంకటేశం, తిరందాసు మహేష్ దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,తాడూరి పరమేష్, మార్కండేయ దేవాలయ అధ్యక్షులు గోశిక నరసింహ,బావనా ఋషి,బడుగు బాలరాజు,గోశిక బాలరాజు,బడుగు ప్రకాష్,గోశిక బాల నరసింహ,బత్తుల యశ్వంత్,గోలి శ్రీనివాస్,బడుగు శ్రీరాములు,వనం ధనుంజయ మరియు ఆలయ పూజారి గంజి నరసింహులు తదితర భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ కార్యక్రమం



చౌటుప్పల్,అక్టోబర్ 10(నిజం చెపుతాం):

ప్రకృతిని మరియు పూలను పూజించే పండుగైన బతుకమ్మ పండుగను

ఆడబిడ్డలంతా ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగగడిచిన ఎనిమిది రోజులుగా తీరొక్కపూలతో ఎంతో సంబురంగా జరుపుకున్న సందర్భంలో బతుకమ్మ వేడుకల్లో భాగంగా గురువారం చివరి రోజు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలోమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు-సంధ్య దంపతులు పాల్గొనిసద్దుల బతుకమ్మను ఆడబిడ్డలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పలు వార్డుల నుండి మహిళలు వచ్చే బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

# 35వ వార్డు, ఆర్.బి నగర్ లో సుద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 10(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక రవీంద్ర భారతి కాలనీ 35వ వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి, రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సుద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మహిళలంతా తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో అన్ని రంగుల పువ్వులతో బతుకమ్మ తయారుచేసి వాడు మహిళలు అందరితో కలిసి గౌరమ్మ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.

## రాణి రుద్రమదేవి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు



చౌటుప్పల్ సెప్టెంబర్ 10(నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో రాణి రుద్రమదేవి కమిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాల్లో చివరి రోజు అయిన సద్దుల బతుకమ్మ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సంబరాల్లో పోలోజు శ్రీలత,దాసోజు సంధ్య,గుత్తికొండ ఉష,చోల్లేటి పద్మ,అందోజు ఉమ,ధన,రాజశ్రీ,రజని,సరిత,వాణి, రమణ,ఈశ్వరి, ఝాన్సీ,రమ్య,పోలోజు శృతి తదితర మహిళలు పాల్గొన్నారు.

## నలమాద పురుషోత్తం రెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



హుజూర్ నగర్ అక్టోబర్ 10 నిజం చెపుతాం

మన ప్రియతమ నాయకులు మంత్రి ఉత్తమ్ని కలిసి సానుభూతి తెలియజేసిన ఎండి.అజీజ్ పాషా,గోట్టే రామయ్య, ఎంఏ అబ్దుల్ మజీద్,సమ్మెట సుబ్బరాజు

హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన మన ప్రియతమ నాయకులు పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి స్వర్గస్తులైనరు వారి పెద్ద ఖర్మ కార్యక్రమం ఈరోజు జరిగింది హుజూర్నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా, మాజీ సర్పంచ్ గొట్టే వెంకట్రామయ్య, ఎంఏ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు తదితరులు పాల్గొని పురుషోత్తం రెడ్డి గారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

## కనకదుర్గమ్మకు బంగారు కళ్ళు, ముక్కుపుడక సమర్పణ



పెన్ పహాడ్ అక్టోబర్ 10 నిజం చెపుతాం:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండలపాల వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని లింగాల కనకదుర్గ దేవాలయంలో ఆలయ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో దుర్గామాత అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారి వద్ద వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకరి సురేష్ -మౌనిక దంపతులు రూ.16 వేల విలువగల అమ్మవారి బంగారు కళ్ళు సమర్పించారు. వెన్న జగదీష్ రెడ్డి-నవ్య దంపతులు రూ.15 వేల విలువగల బంగారం ముక్కుపుడక గురువారం సమర్పించారు. అంతకుముందు ఆలయంలో మాలధారణ స్వాములతో వైభవంగా చండీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ నల్లపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి మామిడి అరవింద్, సలహాదారులు మామిడి శ్రీనివాస్, కోశాధికారి ఏసురాజు, దుర్గయ్య, మాలధార స్వా ములు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానసిక దినోత్సవము



పెన్ పహాడ్ అక్టోబర్ 10 నిజం చెపుతాం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మానసిక దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానసిక వైద్య నిపుణురాలు డా.స్రవంతి మానసిక వ్యాధిగ్రస్తులతో మాట్లాడి, మానసిక అనారోగ్యం పెద్ద జబ్బు కాదని, దానికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. సరైన చికిత్స తీసుకోవడం ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి కె స్రవంతి, హెచ్ఈఓ చంద్రశేఖర్ రాజు, ఎంపీహెచ్ఎస్ జానకమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, స్టాఫ్ నర్స్ లు చంద్రలీల, సుజాత, ఏఎన్ఎంలు దుర్గాభవాని, నాగలక్ష్మి, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ పరంగి రవికి సన్మానం



నేరేడుచర్ల 10( నిజం చెపుతాం న్యూస్):

అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండ నాగుల శ్రీ ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా నేరేడుచర్ల కు చెందిన పరంగి రవి ఇటీవల బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా గురువారం నేరేడుచర్ల పట్టణంలో పరంగి రవి దంపతులను పలువురు సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలలో చదివి, ప్రభుత్వ కళాశాలకే ప్రిన్సిపాల్ కావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు సతీష్, ఇంజమూరి నాగరాజు,ఇంజమూరి నగేష్,ఇంజమూరి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## 17 వార్డులో జబర్దస్త్ టీం బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు



హుజూర్ నగర్ అక్టోబర్ 10 నిజం చెపుతాం

హుజూర్నగర్ 17వ వార్డు మటన్ మార్కెట్ సెంటర్లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జబర్దస్త్ ఆర్టిస్టులు వినోదిని మోహన మరియు శాంతిస్వరూపులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు వారికి కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏలూరి రాంబాబు బెల్లంకొండ అమర్ గౌడ్ విచ్చేసినారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బెల్లంకొండ శోభ బత్తిని ధనలక్ష్మి కమ్మగాని వెంకట రామమ్మ బెల్లంకొండ చింటూ తండు వినోద్ ఎలక స్వాతి బెల్లంకొండ మారెమ్మ కప్పల భవాని బెల్లంకొండ సంధ్య బెల్లంకొండ పద్మ బత్తిని కవిత గుండు అనసూర్య బత్తిని శాంత ఏలూరి భాగ్యలక్ష్మి భూపతి వరలక్ష్మి తండు ఎల్లమ్మ భక్తిని శైలజ దొంతగాని లక్ష్మి దొంతగాని ప్రమీల బాలబైన లక్ష్మి బత్తిని గోదారమ్మ బత్తిని శ్రీనివాస్ బెల్లంకొండ ఉపేందర్ వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు

## జాతిపిత విగ్రహానికి రంగులు



పెన్ పహాడ్ అక్టోబర్ 10 నిజం చెపుతాం:

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో 1949 లో నిర్మించి ప్రారంభించిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి రంగులు పోయి వెలవెల పోతుండటంతో దాన్ని చూసి చలించిపోయిన అదే గ్రామానికి ఉపాధ్యాయ దంపతులు పరెడ్డి శోభ వీరారెడ్డిలు రంగులు వేయించి మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి చేతుల మీదుగా గురువారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగులు వేపించిన ఉపాధ్యాయ దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ వరికల్లు శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, మాజీ సింగిల్ సైదులు, యర్రమళ్ళ వెంకటయ్య, కామల్ల వీరయ్య, వెన్న సైదిరెడ్డి, నూతన ఉపాధ్యాయులు సాయి, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి...



ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన సాయి ప్రసన్న.

నేరేడుచర్ల, అక్టోబర్ 10 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణానికి చెందిన సిరసనగండ్ల విజయ్ చారి, విజయలక్ష్మిల కుమార్తె సిరసనగండ్ల సాయి ప్రసన్న ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో 35వ ర్యాంకు సాధించి ఎస్ జి టి ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికయింది. ఆమె 1వ తరగతి నుండి పదవ తరగతి వరకు నేరేడుచర్ల క్రాంతి హై స్కూల్లో, ఇంటర్మీడియట్ నేరేడుచర్ల ప్రతిభ కాలేజీలో, డి.ఈడి కోదాడ మిట్స్ కాలేజీలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. పట్టుదలతో చదివి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించటం పట్ల అన్నయ్య సాయి కృష్ణ,ఆమె భర్త మణికంఠ, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు..

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ ఏర్పాటును స్వాగతిస్తున్నాం...



నేరేడుచర్ల, 10 (నిజం చెబుతాం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ ఏర్పాటును సీపీఐ పార్టీ స్వాగతిస్తుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓకే క్యాంపస్ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కోసం అత్యాధునిక సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హాస్టల్లో విధి విధానాలపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న ఫీజ్ రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం. బీసీ హక్కుల సాధన సమితి సభ్యుడు గుడిపాటి శ్రీహరి ఉన్నారు.

## తెలంగాణ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ నిదర్శనం



మాజీ జెడ్పి చైర్ పర్సన్ గుజ్జాదీపిక యుగంధర్ రావు

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 10 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామం లో గురువారం సూర్యాపేట జడ్పీ చైర్పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ రావు సద్దుల బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మను తంగేడు బంతి చామంతి గులాబి పూలతో పేర్చి గ్రామ ప్రజలతో కలిసి చెరువు వద్ద ఆటలు పాటలు పాడుతూ ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిదర్శనమని ,ప్రపంచంలో ప్రజలు మెచ్చిన ఏకైక పండగ బతుకమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూలమ్మ, సుమలత, గ్రామంలోని మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## నాగులపహాడ్ లో ఇసుక డంపింగ్ చేసిన వారిపై కేసు నమోదు



పెన్ పహాడ్ అక్టోబర్ 10 నిజం చెపుతాం:

మండల పరిధిలోని నాగుల పహాడ్ గ్రామంలో అక్రమంగా ఇసుక డంపింగ్ చేసిన వారిపై కేసు నమోదు చేసినారు వివరాలలోకి వెళితే తేది: 10.10.2024 తహసిల్దార్ పెన్ పహాడ్ ధారావతు లాలు నాయక్ ఉత్తర్వుల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ రెడ్డి పెన్ పహాడ్ పోలీస్ వారితో యుక్తంగా అక్రమ ఇసుక నిల్వలు వున్నాయని నమ్మదగిన సమాచారం మేరకు నాగులపహాడ్ గ్రామ శివారులో పరిశీలించగా సుంకరి సంజీవ తండ్రి బాలమల్లు భూమిలో (15) ట్రిప్పుల ఇసుక దంపు మరియు భుక్య టికం నాయక్ భూమిలో (09) ట్రిప్పుల ఇసుక దంపు ను గుర్తించి అట్టి ఇసుక దంపులను పంచనామా నిర్వహించి, అక్రమంగా ప్రభుత్వ నిభందనలను అతిక్రమించి ఇసుక దంపు చేసిన సుంకరి సంజీవ మరియు భుక్య టికం నాయక్ ల పై పోలీస్ స్టేషన్ నందు ఎం రంజిత్ రెడ్డి దరకాస్తు ఇవ్వగా అట్టి దరకాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిరహించనైనది అని పెన్ పహాడ్ ఎస్సై పెరిక రవీందర్ తెలిపినారు వారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక నిలువలు చేసిన వారిపై అక్రమంగా పి డి ఎస్ బియ్యం నిలువలు ఉంచిన వ్యాపారాలు చేసిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు..

## బతుకమ్మ ఎత్తుకున్న చిన్నారి




పెన్ పహాడ్ అక్టోబర్ 10 నిజం చెపుతాం:

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అంగరంగ వైభవం గా బతుకమ్మ పండుగ మహిళలు అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు వివిధ గ్రామాలలో జరుపుకున్నారు కార్యక్రమంలో భాగంగా లింగాల గ్రామంలో పలువురు చిన్నారులు బతుకమ్మని ఎత్తుకొని నృత్యాలు చేస్తూ ఆకర్షణీయంగా కనబడటంతో మహిళలు ఆసక్తిగా తిలకించినారు

## ప్రతి భారతీయుడికి రతన్ టాటా ది స్ఫూర్తి నింపే జీవితం...

రతన్ టాటా మృతి పట్ల.. ప్రజలంతా అశ్రునివాళ్లు.

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 10 నిజం చెపుతాం



పది వేల కోట్ల రూపాయలుగా ఉండవలిసిన ఒక వ్యాపార సామ్రాజ్యాన్ని ఒకే ఒక్కడు తన యుక్తితో, తన వ్యాపార నిపుణతతో ఆరు లక్షల కోట్లకు ఎగబాకేలా చేశారు. దాదాపు ఏడు లక్షల మందికి ఉపాధినిస్తూ,నూట యాభై ఏళ్ళ చరిత్ర కలిగిన టాటా గ్రూప్ ను అందనంత ఎత్తులో నిలబడేలా చేశారు. నేడు ఉప్పు నుండి ఉక్కు వరకు టీ నుండి ట్రక్కుల వరకు ఇలా ప్రతి వ్యాపారంలో లోను ఖచ్చితంగా టాటా పేరు వినిపిస్తుంది.ఇంతటి ఘన చరిత్రను టాటా గ్రూప్ కు కట్టబెట్టేలా చేశారు అతను. అతనే రతన్ టాటా. కొన్ని కోట్ల మంది భారతీయులకు ఆదర్శప్రాయులు ఈ జీవన విజేత.

1937 డిసెంబర్ 28 న దేశంలోనే ధనిక కుటుంబంలో జన్మించారు రతన్. ఏడేళ్ల వయసులోనే తల్లి తండ్రులిద్దరూ విడిపోవటంతో నాయనమ్మ దగ్గర పెరగవలిసి వచ్చింది. తన చదువును అమెరికాలోనే పూర్తి చేసుకొని జే ఆర్ డి టాటా పిలుపు మేరకు జంషెడ్ పూర్ లోని టాటా స్టీల్ కంపెనీలో అప్రెంటీస్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు రతన్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆలోచనలతో, తన నైపుణ్యంతో టాటా కంపెనీలో ఒక ఉత్తమ ఉద్యోగిగా ఎదిగగలిగారు రతన్. ఆ విధంగా కొన్ని సంవత్సరాలు ఉద్యోగిగా పనిచేసిన తరువాత 1991 లో జే ఆర్ డి టాటా నుండి టాటా గ్రూప్ చైర్మన్ గా భాద్యతలు స్వీకరించారు రతన్. అప్పట్లో ఈ నిర్ణయాన్ని బోర్డు అఫ్ మెంబెర్స్ లో చాలా మంది వ్యతిరేకించారు. అనుభవం లేని రతన్ చేతిలో ఇన్ని కోట్ల వ్యాపార సామ్రాజ్యం నడవలేదని అందరు వాదించారు. కానీ వారికి ఆనాడు తెలియదు పాపం ఇతడే టాటా గ్రూప్ ను దశదిశలా వ్యాపించే ఘనుడు అవుతాడని.

చైర్మన్ గా రతన్ టాటా...

చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత టాటా గ్రూప్ లో సమూల ప్రక్షాళన చేశారు రతన్. రాత్రి పగలు కష్టపడి పది వేల కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని తన అసాధారణ వ్యాపార నైపుణ్యంతో ఆరు లక్షల కోట్ల విలువ చేసే కంపెనీగా మార్చారు రతన్. దేశ వాణిజ్య , పారిశ్రామిక పురోగతిలో కీలక పాత్ర పోషించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## రతన్ టాటా మరణం దేశానికే తీరని లోటు- అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 10..నిజం చెపుతాం న్యూస్.

టాటా గ్రూపు మాజీ ఛైర్మన్ రతన్ టాటా మరణం పట్ల అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూటమి నాయకులతో కలిసి రామవరంలో శ్రద్ధాంజలి ఘటించారు

ఈసందర్బంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ...హర్యానాలో బిజెపి మూడోసారి విజయం సాధించిన సందర్భంగా నేడు విజయోత్సవం జరపాలని భావించినప్పటికి,భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి రతన్ టాటా స్వర్గస్తులైన కారణంగా ఆ కార్యక్రమాన్ని రద్దు చేసామని తెలిపారు.సాధారణంగా వ్యాపారవేత్తలు తమ స్వలాభం కోసం, తమకుటుంబం, బంధువుల స్వలాభం కోసమే చూసుకుంటారని కాని రతన్ టాటా అలాంటి వ్యక్తి కాదని కొనియాడారు..టాటా గ్రూపు నాటి నుండి నేటివరకు పరిశీలిస్తే ఆయనకు వ్యాపార సంబంధాల కన్నా దేశభక్తి మిన్న అనే విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు. కరోనా సమయంలో 1500 కోట్ల రూపాయిలు విరాళం ఇచ్చి తన ఉదారతని చాటుకున్న మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని గుర్తు చేసారు.ఎటువంటి విపత్కర పరిస్దితులు వచ్చినా, దేశం ఎలాంటి క్లిష్ట పరిస్దితులు ఎదుర్కొంటున్నా తన వంతు సహాయం చేయడమే కాకుండా తన దేశభక్తిని గొప్పగా చాటుకున్న వ్యక్తి రతన్ టాటా అని, ఆయన బిజినెస్ టైకూన్ గానే కాకుండా దేశభక్తి మెండుగా ఉన్న మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు.రతన్ టాటా మృతి చెందడం టాటా గ్రూపుకే కాదు దేశం మొత్తానికే తీరని లోటని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)10- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణ శివారు ఇటికంపాడు గ్రామం వెళ్లే ప్రధాన రహదారి వెంబడి విద్యుత్ స్తంభాలు ప్రమాద భరితంగా మారాయి. స్తంభాలు విద్యుత్ తీగలపై వేలాడుతున్నాయి. గ్రామ ప్రజలతో పాటు రైతులు రూరల్ విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని ఆరోపించారు. అధికారులు ప్రజల ప్రాణాలు పోతే స్పందిస్తారా అని ఆరోపించారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## నేటి తరం విద్యార్థులు భవిష్యత్తును చక్కగా రూపొందించుకోవాలి..



పొన్నూరు మున్సిపల్ కమిషనర్-ముప్పాళ్ళ రమేష్ బాబు..

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)10- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు లైన్స్ పాలిస్ సర్వీస్ సెంటర్లో దసరా సెలవల సందర్భంగా అక్టోబర్ 4 నుండి 10 వ తేదీ వరకు "ఈ తరంలో మేము ప్రత్యేకం,పేరుతో జరిగిన జరిగిన విద్యార్థుల పర్సనాలిటీ డెవలప్మెంట్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని వారిలో ఉన్న లోపాలపై అవగాహన పెంచుకొని జంక్ ఫుడ్ మానేయడం, సెల్ ఫోన్లు వీడియో గేమ్ లకు దూరంగా ఉండడం, ఉదయాన్నే వేకువజామున నాలుగు గంటలకు నిద్ర లేచి చదువుకోవడం ద్వారా ఉన్నతమైన ఫలితాలను సాధించాలి అని నిర్ణయం తీసుకోవడం , బద్ధకాన్ని నిర్లక్ష్యాన్ని విడనాడి తల్లిదండ్రుల ఆశించే ఫలితాలకు అనుగుణంగా పనిచేయడం వంటి అంశాలపై శిక్షణ పొందడం జరిగింది.ఆలోచనలు కలిగి, సామాజిక బాధ్యతను తెలుసుకొని మంచి నడవడిక కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.... స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేసిన ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ ను విద్యార్థులు తల్లిదండ్రులు, మరియు పట్టణ ప్రముఖులు అభినందించారు. విద్యార్థులకు నిర్వర్తించాల్సిన విధులను గూర్చి దిశా నిర్దేశం చేసే ప్రతిజ్ఞ పోస్టర్ ను బహుకరించారు..

## దుర్గమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులు

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 10..నిజం చెపుతాం న్యూస్..



విజయవాడలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి సందర్బంగా దుర్గమ్మ ను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సతీమణి మహాలక్ష్మి దంపతులు గురువారం దర్శనం చేసుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ అధికారులు ఎమ్మెల్యే నల్లమిల్లి దంపతులకు సంప్రదాయ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ...చల్లని తల్లి దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్రి వెంకటబుల్లిరెడ్డి,పడాల వెంకట సాయిరామారెడ్డి పాల్గొన్నారు.

## నారీశక్తి కార్యక్రమానికి మంత్రి దుర్గేష్ కి ఆహ్వానం



తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 10..నిజం చెపుతాం న్యూస్..

దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో విజయవాడ పున్నమి ఘాట్ సమీపంలోని బబ్బూరి గ్రౌండ్ లో ఈనెల 11,12,13 తేదీల్లో "నారీ శక్తి ఉత్సవం" ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో హాజరుకావాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు టూరిజం ఎండీ ఎం.అభిషిక్త్ కిషోర్ ఆహ్వానం పలికారు. ఈ మేరకు గురువారం ఉదయం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా సాధికారతను చాటి చెప్పేలా నిర్వహించే నారీ శక్తి ఉత్సవం కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎండీ అభిషిక్త్ కిషోర్ మంత్రి దుర్గేష్ కు అందజేశారు. నారీ శక్తి ఉత్సవంలో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభా పాటవాలు కనబర్చిన శక్తివంతమైన మహిళలను సన్మానించడం జరుగుతుందని, మహిళా మణులకు విశిష్ట పురస్కారాలు అందజేస్తున్నామని ఈ సందర్భంగా అభిషిక్త్ కిషోర్ మంత్రికి వివరించారు. అదే విధంగా మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో వక్తల ప్రసంగాలతో పాటు కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదరకరమైన వాతావరణంలో నవదుర్గలు ప్రతిబింబించేలా మహా హారతి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు, కోలాటం, డప్పు, తప్పెట గుళ్లు, తెలంగాణ బోనాలు వంటి కళా ప్రదర్శనలు, హస్తకళా ప్రదర్శనలతో పాటు జాతీయ అంతర్జాతీయ రుచులతో ఫుడ్ ఫెస్టివల్, బొమ్మల కొలువు, దసరా ఉత్సవాల చరిత్ర, అధ్యాత్మికత ఉట్టిపడేలా కనకదుర్గ అమ్మవారి చరిత్రను వివరించేలా డ్రోన్ షో తదితర కార్యక్రమాలుంటాయని మంత్రికి వివరించారు. కార్యక్రమంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సతీమణులు, మహిళా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, న్యాయమూర్తుల సతీమణులు తదితరులు పాల్గొంటారని ఎండీ అభిషిక్త్ కిషోర్ మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి విచ్చేసి తన అమూల్యమైన సందేశాన్ని అందజేయాలని కోరారు మంత్రి సానుకూలంగా స్పందించి హాజరువుతానని తెలిపారు.

## "ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆటోమోటివ్ ట్రేడ్ ఇంటర్నషిప్ ప్రోగ్రాం".





పార్వతీపురం అక్టోబరు 10(నిజం చెపుతాం ప్రతినిధి) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు 10వ తరగతి విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు వాళ్ళ యొక్క నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ ప్రోగ్రాం అనేది నిర్వహించడం జరిగింది.

రామభద్రపురం స్కూల్లో వృత్తి విద్య ఉపాధ్యాయురాలు గా పని చేస్తున్న బి. ప్రమీల కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న విద్యలో ఒకేషనల్ ఎడ్యుకేషన్ అనేది విద్యార్థులు భవిష్యత్తుకు చాలా ముఖ్యమని అలాగే నేటి యువత ఎక్కువగా నిరుద్యోగులుగా మిగిలిపోవడానికి ముఖ్య కారణం స్కిల్ (నైపుణ్యం) లేకపోవడం అని తెలియజేశారు.నేడు పాఠశాలల నుంచి నైపుణ్యం నేర్చుకోవడం వల్ల విద్యార్థులు రాబోయే రోజుల్లో ఉన్నతమైన స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు.

ప్రిన్సిపల్ కే. కామేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు తొలి దశలోనే స్కిల్ ఎడ్యుకేషను ప్రవేశపెట్టినందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు అభినందనలు తెలుపుతూ అలాగే తనదైన శైలిలో విద్యార్థులకు వృత్తి విద్యను అందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఉపాధ్యాయురాలు బి. ప్రమీల కుమారి ని అభినందించారు.

## దృష్టి దినోత్సవ ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం

**అందరూ విధిగా నేత్ర పరీక్షలు చేయించుకోవాలి...... డా సుకుమార్ బాబు జిల్లా అందత్వ నివారణ అధికారి**




పార్వతీపురం అక్టోబరు 10(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగం లో మరియు జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి పర్యవేక్షణలో నేత్ర వైద్య అధికారులు మరియు సహాయకులు ద్వారా ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి దోషం వున్న వారికి కళ్ళద్దాలు కోసం మరియు కేటరాక్ట్, టెరిజియం, గ్లకోమా వున్నవారిని గుర్తించి మెరుగైన చికిత్సలు మరియు శస్త్ర చికిత్సలు కోసం సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రులకు పంపిస్తున్నట్లు, వారికి ఉచిత రవాణా,భోజనం,మందులు, కళ్లజోళ్లు సౌకర్యాలు కల్పించి వారికి దృష్టి దోష నివారణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అవగాహన సదస్సులో డా సుకుమార్ బాబు మాట్లాడుతూ నేత్ర వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పలు సూచనలు చేశారు.నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి మాట్లడుతూ జిల్లా అందత్వ నివారణ సంస్థ అధ్వర్యంలో లభించు నేత్ర వైద్య సేవలు వివరించారు. ఈ కార్యక్రమములో ఆసుపత్రి ఆర్.ఎమ్.ఓ మరియు నేత్ర వైద్య నిపుణులు డా శ్యామల, శస్త్ర చికిత్స నిపుణులు డా.వెంకటేష్,జిల్లా ఎన్.జి.ఓ అధ్యక్షులు కిషోర్, నేత్ర వైద్య సహాయకులు రమేష్, స్వాతి మరియు నర్సింగ్ శిక్షణా విద్యార్దులు పాల్గొన్నారు.

## ఓం..కారం"రేషన్ మాఫియా పై మమ"కారం.



**నా చూపే సపరేటు..నేను పక్కా లోకల్..**

**బాపట్ల జిల్లా,లో రేషన్ దందా చేయాలంటే మొదట ఈ అధికారినే కలసి బేరం మాట్లాడుకోవాలి ఆ తర్వాతే ఏదైనా..**

నిజం న్యూస్ (బాపట్ల జిల్లా)10- అక్టోబర్

బాపట్ల జిల్లా, సివిల్ సప్లై ఆఫీసులో ఒక అధికారి

ఏళ్లకు తరబడి దీర్ఘకాలికంగా బాపట్ల లోనే స్థానికంగా డిటీ గా మరియు జిల్లా అనంతరం జిల్లా సివిల్ సప్లై ఆఫీసులో ఒక అధికారిగా బాపట్లలోనే తిష్ట వేసుకుంటూ జిల్లా వ్యాప్తంగా అక్రమ రేషన్ దారులపై గురిపెట్టి నెలవారి మామూళ్లకు తెరలేపి అక్రమ ఆస్తులను కూడ పెడుతున్న వైనం.ఈ అధికారి చూపు అక్రమ రేషన్ వ్యాపారం చేసే వారిపై పడిందా ప్రతి నెల ఒకటి నుంచి ఐదో తారీకు లోపు ఇతని తాంబూలం సమర్పించుకోవాల్సిందే.ఈ అధికారికి ప్రతినెల మామూలు ఇవ్వని రేషన్ మాఫియా పై ఓ కన్నేసి పక్క ప్లాన్ ప్రకారం అక్రమ రేషన్ పట్టుకొని కేసులు రాయడంలో ఇతను చేయితిరిగిన దిట్ట.ఇతను శాలరీ కన్నా రేషన్ మాఫియా ఇచ్చే అక్రమ వసూళ్లే 10 రెట్లు ఎక్కువ అని సమాచారం.జిల్లా పరిధిలోని రేషన్ డీలర్లకు ఏ రేషన్ మాఫియాకు ఇవ్వాలో ముందుగానే వారికి హుకుం జారీ చేస్తూ చాప కింద నీరుగా వ్యవహరిస్తూ దిశ దశల వ్యాప్తి చెందటానికి మూల కారణం ఈ అధికారేనని జిల్లా వ్యాప్తంగా రేషన్ మాఫియా బహిరంగంగానే తెలియచేస్తున్నారు.రేషన్ డీలర్ల తో పాటు అక్రమ రేషన్ మాఫియాను ప్రోత్సహించటంలో ఇతను దిట్ట.రేషన్ మాఫియాను అరికట్టడంలో స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా అధికారులు ప్రయత్నాలు చేస్తుంటే ఇతను ప్రయత్నం ఎన్నో ఏళ్లగా పాతికపోయినటువంటి రేషన్ మాఫియాతో చేతులు కలిపి క్యాష్ చేసుకుంటున్నాడని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇతను ఆగడాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేసి రేషన్ మాఫియాను అరికట్టాలని, పేదవాడి నోటి దగ్గరికి వచ్చిన కూడు ఇలాంటి పెద్ద వాళ్లకు అక్రమాస్తులు కాకూడదని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు సరైన గిట్టుబాటు లభించాలి



జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబర్ 10(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అందులో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అనుమతించినట్లు చెప్పారు. ధాన్యం సేకరణలో ముందస్తు ఏర్పాట్లపై జిల్లాస్థాయి ధాన్యం సేకరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, పార్వతీపురం,సీతంపేట ఐటిడిఏల ప్రాజెక్ట్ అధికారులు అశుతోశ్ శ్రీవాస్తవ, యశ్వంత్ కుమార్ రెడ్డి లతో కలిసి ధాన్యం సేకరణపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి కె.రాబర్ట్ పాల్, పౌర సరఫరాల మేనేజర్ మరియు ఇన్ ఛార్జ్ జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసులు, ఆర్.టి.ఓ ఎం.శశికుమార్, డీసీఓ పి.శ్రీరామమూర్తి, జీసీసీ డివిజనల్ మేనేజర్ వి.మహేంద్రకుమార్, సీతంపేట జీసీసీ కృష్ణ మిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మిల్లర్ల యజమానులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 28వ డివిజన్ లో ప్రజా సమస్యలు విన్నవించండి

-కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్



ఏలూరు అక్టోబర్ 10 ( నిజం పత్రిక ప్రతినిధి ): ఏలూరు నగరపాలక సంస్థ 28వ డివిజన్ లో గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్ ఇంటింటికి తిరిగి వేకువ జామునే ప్రజలకు గుడ్ మార్నింగ్ చెబుతూ తమ పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు,ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను మైకు ద్వారా ప్రచారం చేస్తూ సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 28వ డివిజన్ బీడీ కాలనీ రామాలయం, మసీదు ప్రాంతాలలో ప్రజలకు గుడ్ మార్నింగ్ చెబుతూ మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్స్ తో ప్రజలు చెప్పిన సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ విధంగా డివిజన్ పర్యటించి ప్రజా సమస్యలు పరిష్కరించడం పట్ల డివిజన్ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి సదా కృషి చేస్తాం: జిల్లా ఎస్పీ



పార్వతీపురం అక్టోబరు 10(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లా పోలీస్ శాఖలలో విధులు నిర్వహిస్తూ మరణించిన, అనారోగ్యం వలన చనిపోయిన, మరియు రిటైర్డ్ అయిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులతో మరియు హెూమ్ గార్డ్స్ కుటుంబ సభ్యులతో వారి యొక్క సంక్షేమం కొరకు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్క సిబ్బంది/ పోలీస్ కుటుంబ సభ్యులతో ఎస్పీ మాట్లాడి వారి వ్యక్తిగత, ప్రభుత్వం నుండి ఇంకనూ రావలసిన బకాయిలు వారికి అందవలసిన బెనిఫిట్స్ గురించి, యోగక్షేమాలు మరియు ఇతర సమస్యల గురించి ఎస్పీ గారు చర్చించారు .

## డీఎస్సి పోటీ పరీక్షలు కోసం వసతి తో కూడిన శిక్షణ - కలెక్టర్ పి.ప్రశాంతి



తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం)అక్టోబర్ 10..

నిజం చెపుతాం న్యూస్..

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సి ఎస్టీ లకి చెందిన డిస్సికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వసతి తో కూడిన శిక్షణ అందజేసేందుకు ఆసక్తి కలిగిన ఏజెన్సీస్ నుంచీ దరఖాస్తులను ఆహ్వానిస్తూన్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 5050 ఎస్సి, ఎస్టీ విద్యార్ధులకు రెసిడెన్సియల్ విధానంలో డీఎస్సీ, శిక్షణ ఇచ్చుటకు నిర్ణయంచడం జరిగిన నేపధ్యంలో ఈ మేరకు ఆసక్తి కలిగిన నోడల్ ఏజెన్సీస్ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఎస్సీ ఎస్టీ శిక్షణ సంస్థల యందు సాంఘిక / గిరిజిన సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్ లలో నందు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు కనీసం గత రెండు డిఎస్సీ రిక్రూట్మెంట్లకు కోచింగ్ ఇచ్చిన అనుభవం, గతంలో నిర్వహించిన డీఎస్సీ రిక్రూట్మెంట్ లో శిక్షణ ఇచ్చిన అభ్యర్ధులలోకనీసం 100 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొంది ఉండాలని, ఇతర నియమ నిబంధనలు కోసం అధికారిక వెబ్సైటును సందర్శించాలని తెలియ చేశారు.శిక్షణ సంస్థలు నిర్ణీత ఫారం ను ఈ నెల 7 తేది నుండి డౌన్లోడ్ చేసుకునేందుకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ధరఖాస్తు చేసుకోవడానికి అక్టోబరు 21 వ తేదీ చివరి తేదీ అని ఆ ప్రకటనలో తెలిపారు.


## కరకుదురు లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 10: కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, కరకుదురు గ్రామంలో దేవి శరన్నవ రాత్రుల కార్యక్రమంలో భాగంగా మూలా నక్షత్రం పురస్కరించుకుని ఆలయ చైర్మన్ తోటకూర శ్రీను ఆధ్వర్యంలో సరస్వతి మాత పూజ కార్యక్రమం దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, పెదపూడి ఎస్సై రామారావు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కరకుదురు గ్రామానికి చెందిన సేవ క్రియ ట్రస్ట్ అధినేత తలాటం మురళి కృష్ణ సుమారు 500 మంది విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేశారు, అనంతరం వాటికి కుంకుమ పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర శ్రీను,కమిటీ సభ్యులు అడబాల బుజ్జి, అల్లం బాబులు, కర్రీ శ్రీను,గ్రామ నాయకులు సింగినీడి దత్తుడు, సాన శ్రీను, వుంద్రు సత్యనారాయణ,నాగిరెడ్డి వీరస్వామి, సాన రాంబాబు, పాఠం శెట్టి కాశీరాణి, పాఠం శెట్టి త్రిమూర్తులు, పాఠం శెట్టి వెంకటేష్ అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాపి కొండలు బోటింగ్ ఆపరేటర్ల తో సమావేశం

తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం)అక్టోబర్ 10..నిజం చెపుతాం న్యూస్..



గండిపోచమ్మ బోటింగ్ పాయింట్ నుండి పేరంటాలపల్లి వరకు, పోచవరం బోటింగ్ పాయింట్ నుంచి పేరంటాలపల్లి వరకు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ నిర్వహిస్తున్న బోటింగ్ కార్యకలాపాల నిర్వహణ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని టూరిజం రాజమండ్రి హబ్ పర్యటక ప్రాంతీయ సంచాలకులు వి స్వామీ నాయుడు బోట్ల యాజమానులకు తెలియ చేశారు.గురువారం స్థానిక రాజమహేంద్రవరం బోటింగ్ కంట్రోలర్ రూమ్ నందు పాపికొండలు బోటింగ్ గురించి బోట్ ఆపరేటర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు విషయమై పర్యాటకశాఖ అధికారులు ప్రైవేటు బోటు ఓనర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి ప్రైవేటు బోటు ఆపరేటరు బోటుకు సంబంధించి పర్యాటక శాఖ నుంచి నిరభ్యంతర పత్రము, ఇరిగేషన్ శాఖ నుండి రూట్ పర్మిషన్ , మారిటైం బోర్డు నుంచి బోటు లైసెన్సు పొంది ఉండాలన్నారు. అవి వాలిడిటీలో ఉండాలని ప్రతి బోటులో లైఫ్ సేవింగ్ మరియు ఫైర్ ఫైటింగ్ పరికరాలు ఉండాలన్నారు. సిలిండర్లు బోట్లో తీసుకు వెళ్ళరాదని ఓనర్స్ అసోసియేషన్ కి పర్యాటక అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో డివిజనల్ మేనేజర్ సిహెచ్, పవన్ కుమార్, వాటర్ ఫ్లీట్ అసిస్టెంట్ మేనేజర్ ఆర్. గంగ బాబు, గండి పోచమ్మ బోటింగ్ కంట్రోల్ రూమ్ మేనేజర్ బి.సాంబశివరావు, రాజేష్, ప్రైవేట్ బోర్డ్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బి. శ్రీనివాసరావు, జి.జి మురళి రాము, బి.రాము,ప్రకాష్ రావు , మోహన్ రావు ,మంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మోసాలపై అవగాహన సదస్సు



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)10- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోని పల్సర్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో పట్టణ సీఐ రవి కిరణ్ ఆన్లైన్ మోసాలపై ప్రజలను చైతన్య పరిచే విధంగా డిజిటల్ బోధన ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలు ఆన్లైన్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, డిజిటల్ అరెస్ట్, సైబర్ క్రైమ్ ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఘనంగా శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 10: శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ సరస్వతిదేవి జన్మ నక్షత్రం పురస్కరించుకొని సరస్వతీ మాత విగ్రహాలకు, చిత్రపటాలకు దుర్గామాతను సరస్వతీ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం, కొత్త కోటపాడు శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ కందర్ప వెంకట అమర్నాథ్ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి సేవాసధన్లో కందర్ప రాధ విద్యార్ధులచే సరస్వతీ దేవి రూపాలంకరణ చేసి సామూహిక పూజలు చేయించారు. పాతకోటపాడు దుర్గామాత ఆలయం వద్ద ఆలయ అర్చకులు కె.వెంకట అమర్నాథ్ విద్యార్థులచే సామూహిక పూజలు చేయించారు. అలాగే రంగంపేట శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు మైలవరపు నాగేంద్ర కుమార్, చంద్రేడు, పెదరాయవరం గ్రామాలలో గ్రామ పురోహితుడు మునుకుట్ల శివరామకృష్ణ శర్మ విద్యార్థినీ,విద్యార్థులతో సామూహిక పూజలు చేయించారు. రాజమహేంద్రవరం విద్యానగర్ సేవాసమితి కన్వీనర్ సత్యనారాయణ ఆధ్వర్యంలోనూ, హౌసింగ్ బోర్డ్ సేవాసమితి కన్వీనర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పాలచర్లలో విద్యార్థినీ, విద్యార్థులచే సామూహిక అక్షరాభ్యాసాలు, సరస్వతీమాతకు సామూహిక పూజలు చేశారు, తామరాడ వద్ద రామచంద్రపురం గ్రామంలో తుని సబ్ జోన్ కన్వీనర్ తుమ్మలపల్లి జోగేంద్రనాథ్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవి, సరస్వతీమాతలుగా అలంకరణ చేసి,ప్రత్యేక పూజలు చేయించారు. నల్లమిల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లిని సరస్వతీ మాతగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసినట్టు నిర్వాహకులు ప్రసన్న తెలిపారు.

## రైల్వే లైన్ నిర్మాణం పనులు చేపట్టాలి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 10:కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్ లో సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణం పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్ లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల పరిధిలో ఉన్న సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్షి నిర్వహించారు. గత నెలలో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్లో భాగమైన అమలాపురం మండలం బట్నవిల్లి -మల్కిపురం మండలం గుడిమెళ్ళంక వరకు ఉన్న ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో డిపార్ట్మెంట్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతున్న గ్రామాలలో వివిధ శాఖల అధికారులతో బృందాలు నియమించి సర్వే చేశారు. ఆయా బృందాలు శాఖల వారీగా ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగానికి నివేదిక సమర్పించారు. ఆయా సమస్యలను పరిష్కరించడానికి క్షేత్రస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బట్నవిల్లి నుంచి గుడిమెళ్ళంక వరకు రైల్వే లైన్మెన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శివకోడు చింతపల్లి దగ్గర ప్రతిపాదిత రైల్వే లైన్ గెయిల్ పైప్ లైన్ ను క్రాస్ అవుతుందని, అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంటుందని గెయిల్ అధికారులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి కుదురు మండలం కొండాలమ్మ చింత వద్ద కూడా ఓఎన్జిసి పైప్లైన్లను ప్రతిపాదిత రైల్వే అలైన్మెంట్ లైన్ క్రాస్ అవుతుందని, పైప్ లైన్లకు నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఓఎన్జిసి అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. మల్కిపురం మండలం గుడిమెల్లంక గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందని,దాని మీదుగా ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతుందని, అందుకు సంబంధిత గ్రామపంచాయతీ ప్రజలను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం ఆర్డీవోలు కే మాధవి, శ్రీకర్, కతీబ్ కౌశర్ బానో, రైల్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రామలింగరాజు, అధికారులు తహసిల్దారులు, ఓఎన్జిసి గేయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంఘాల ఎన్నికలను సజావుగా నిర్వహించాలి



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్10: నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను సజావుగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్ లో నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఇరిగేషన్ రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీటి వినియోగదారుల సంఘాల ద్వారా సాగునీటిని రైతులకు సజావుగా సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి.. అక్టోబర్ 16 నుండి నవంబర్ 24 వరకు 40 రోజుల కాలవ్యవధిలో నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు పూర్తి చేయాలని నిర్ణయించిందన్నారు.

ఒక్కొక్క నీటి వినియోగదారుల సంఘంలో 12 టెరిటోరియల్ కాన్స్టెన్సీ లు(టి సి) ఉంటాయని, ఒక్కొక్క టెరిటోరియల్ కాన్స్టెన్సీలో 600 నుంచి 700 ఎకరాల ఆయకట్టు ఉంటుందని తెలిపారు. టైం లైన్ వారీగా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు చేపట్టవలసిన చర్యలను అధికారులకు వివరించారు. అక్టోబర్ 16న నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతుందన్నారు. అక్టోబర్ 26 న టి సి ల వివరాలను ఇరిగేషన్ అధికారులు ప్రచురించాలన్నారు. 29 న తుది టీసీల వివరాలను ప్రచురించాలన్నారు. నవంబర్ ఐదున టీసీలలో ఓటర్ల జాబితాలని రెవెన్యూ అధికారులు తయారు చేయాలన్నారు. కొన్ని టీసీలలో పట్టణీకరణ కారణంగా తక్కువ సంఖ్యలో రైతులు ఉన్నారని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చిన నేపథ్యంలో సంబంధిత టీసీలలోని రైతులను సమీప టిసీలలోకి మార్చే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు పరస్పరం సహకరించుకుంటూ సాగునీటి సంఘాలకు సజావుగా ఎన్నికల ను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం ఆర్డీవోలు కే మాధవి, శ్రీకర్, ఖతీబ్ కౌసర్ బానో, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలలో పాల్గొన్న జనసేన నేత కిలారి దంపతులు..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)10- అక్టోబర్

గుంటూరు జిల్లా,దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గుంటూరు సిటీ ఆర్ గ్రహారంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం మాజీ ఎమ్మెల్యే, జనసేన నేత కిలారి వెంకట రోశయ్య దంపతులు పాల్గొన్నారు. రోశయ్య దంపతులకు దేవస్థానం పాలకమండలి సభ్యులు స్వాగతం పలికి సంప్రదాయ ప్రకారం శాలు వాల తో సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి దంపతులిద్దరికీ తీర్థప్రసాదాలు అందించారు.

## రతన్ టాటాకు నచ్చిన "కడియం కుర్రాడు"

ఏడేళ్లుగా ఈమెయిల్ పరిచయాలులి

మూడుసార్లు ఆయనతో భేటీ



తూర్పుగోదావరి జిల్లా (కడియం)అక్టోబర్ 10..నిజం చెపుతాం న్యూస్..

ఆరు లక్షల కోట్ల రూపాయల సంస్థకు అధిపతి రతన్ టాటా ను స్వయంగా చూసినవారే అరుదుగా ఉంటారు. ఇక ఆయనతో కలిసి ఫోటో తీయించుకోవడం పెద్ద అదృష్టంగా భావిస్తుంటారు. అటువంటి ప్రపంచ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా తూర్పుగోదావరి జిల్లా కడియంకు చెందిన ఓ పాతికేళ్ల కుర్రాడిని ఇష్టపడ్డాడు అంటే నమ్మడం కాస్త కష్టంగానే ఉంటుంది. కాని ఇది వాస్తవం.అలాగని కడియం నర్సరీ మొక్కలు కొనుగోలు సందర్భంలో ఈ పరిచయం ఏర్పడిందంటే పొరపాటే. రతన్ టాటాకు ఉన్న ఎన్నో విభిన్నమైన అభిరుచులకు దగ్గరగా ఉండడమే ఈ కుర్రాడు ఆయనకు ఇష్టుడు అయ్యాడు. ఏడేళ్లుగా వారిరువురూ ఈమెయిల్ మెసేజ్ ల ద్వారా పరిచయాలు పెంచుకున్నారు. రతన్ టాటా అభిరుచులకు అనుగుణంగా ఈ కుర్రాడు మెసేజ్ లు, బొమ్మలు పంపించడమే ఇందుకు కారణంగా పేర్కొవచ్చు.

### పర్యావరణ ప్రేమికులు రతన్ టాటా

రతన్ టాటా అంటే పారిశ్రామంగా అభివృద్ధి చెందడంతో పాటు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం గురించే మనందరికీ తెలుసు. కాని వీటితోపాటు పర్యావరణం అంటే ఈయనకు పట్టరాని అభిమానం.ఈ సృష్టిలో ప్రతి జీవరాశి సుఖంగా జీవించాలనే ఆలోచనలో ఈయన ఉంటారు. అందుకు తగిన సహాయ సహకారాలు అందిస్తారు కూడా. అంతరించిపోతున్న ఎన్నో జాతుల మనుగడకు పాటుపడుతుంటారు. అయితే కడియం మండలం కడియపులంక గౌతమి నర్సరీ యువ రైతు మార్గాని వెంకట శేషు ఎంబీఏ చదువుకునే సమయంలో అన్ని రంగాల్లోనూ రతన్ టాటా ఉండడాన్ని గుర్తించారు. దీంతో అసలు రతన్ టాటా అభిరుచులు ఏంటి అనేదానిపై ఆరా తీయడం మొదలుపెట్టారు. ఆయన మొక్కలతో పాటు పశుపక్షాదులపై ఎలాంటి అభిమానాన్ని చూపెడతారనేది అవగాహన చేసుకున్నారు. దీంతో రతన్ టాటా అభిరుచులకు అనుగుణంగా కొన్ని కొటేషన్లను తయారుచేసి ఆయన పెర్సనల్ ఈమెయిల్ కు శేషు మెసేజ్ చేస్తుండే వారు.

### అమ్మ చేసిన లడ్డూను రతన్ టాటా ఇష్టపడ్డారు-శేషు

చిన్న వయసులో రతన్ టాటా అభిరుచులకు అనుగుణంగా ఉండడం వల్ల తనను ఎంతగానో అభిమానించారని శేషు తెలిపారు. రెండు ఏళ్ల క్రితం తన తల్లిదండ్రులు రతన్ టాటాని చూడాలని కోరుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అవకాశం కల్పించారన్నారు. అయితే తల్లిదండ్రులు శేషు వీరబాబు,సత్య లు రావాల్సిన విమానం అనివార్య కారణాల వల్ల ఆలస్యమైంది. దీంతో ఆయన వారికీ ఇచ్చిన సమయానికి వెళ్ళలేని పరిస్థితి వచ్చిందని, అయితే ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లగా గంటన్నర ఆలస్యం అయినప్పటికీ వారిని కలుసుకునే అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు.యన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలు సజీవంగా ఉంటాయని,ఆయనలేని లోటు వారి కుటుంబానికి ఆవేదన కలిగించిందని శేషు కన్నీటి పర్యంతమవుతూ తెలిపారు.

## మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేయండి

-జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ జీకే విధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అక్టోబర్ 10: మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఐతే నాణ్యతా లోపాలు లేకుండా నిర్మాణాలు సాగించాలని, నాణ్యతా లోపాలు సహించ బోనని హెచ్చరించారు. గురువారం మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్ నిర్మాణాల పట్ల సంతృప్తి వ్యక్త పరిచారు. మెడికల్ కళాశాల భవనంలో పూర్తి కానున్న తరగతి గదులు, అనాటమీ, బయో కెమిస్ట్రీ, హిస్టాలజి ల్యాబ్స్, ఆఫీస్ గదులు, మ్యూజియం, డైనింగ్, వసతి గృహాలు తదితర నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచిన కలెక్టర్ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి క్లాసుల నిర్వహణకు అప్పగించాలని ఆదేశించారు. ఇటీవల నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఈ ఏడాది నుండే ఎంబిబిఎస్ తరగతులకు అనుమతించిన నేపధ్యంలో కలెక్టర్ మెడికల్ కళాశాల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వేగావంతానికి చర్యలు తీసుకుంటున్నారు. ఈ పరిశీలనలో కళాశాల ప్రిన్సిపాల్ డా. హేమలత, ఎపిఎస్ఎంఐడిసి కార్యనిర్వాహక ఇంజనీర్ అచ్చెం నాయుడు, డిఇఇ వర్మ, ఎఇఇ సురేష్, డిజిఎం మధుబాబు, తదితరులు పాల్గొన్నారు

## నేటి మీకోసం రద్దు

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అక్టోబర్ 10: ఈనెల 11వ తేదీ శుక్రవారం జరగనున్న మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం దుర్గాష్టమి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినం అయినందున మీ కోసం కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు వివరించారు. ఫిర్యాదుదారులు గమనించి మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అదనపు ఆదాయం

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా జికె వీధి ప్రతినిధి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పాడేరు, అక్టోబర్ 10: సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయ భూములకు నీరందించి రైతులు అడనపు ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచ్గించారు. గురువారం హుకుంపేట మండలం, పెదగరువు గ్రామం, డుంబ్రిగుడ మండలం, బలియగూడ గ్రామాలలో కలెక్టర్ పర్యటించారు. పెదగరువు గ్రామంలో వాసన్ సంస్థ ఏర్పాటు చేసిన సోలార్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రోజెక్టు , మోటరైజడ్ బేబీ పల్వర్లు, జీవామృతం తయారీ యూనిట్, %రా%3 వనం, నాటుకోళ్ల ఉత్పత్తి కేంద్రం, పలు పంటల నమూనాలను సందర్శించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# హెూం గార్డ్ కి సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



రామగుండం అక్టోబర్ 10 ( నిజం చెపుతాం):
పోలీస్ శాఖలో గత 24 సంవత్సరాలుగా హెూం గార్డ్ గా ఎం.డి మన్సుర్ అహ్మద్ హెూం గార్డ్ నంబర్ .270, మంచిర్యాల సబ్ యూనిట్ నందు విధులు నిర్వహించడం జరిగింది.ఇట్టి హెూంగార్డ్ ఈ రోజు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్,ఐపీఎస్ (ఐజీ) కమీషనర్ కార్యాలయంలో పూలమాల వేసి,శాలువా తో సత్కరించి జ్ఞాపిక ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,సుందర్ రావు,ఆర్ఐ దామోదర్,శ్రీనివాస్, మంచిర్యాల జోన్ హెూంగార్డ్స్ ఇంచార్జ్ ఏఆర్ ఎస్ఐ బీరమ్ సింగ్,పెద్దపల్లి జోన్ హెూంగార్డ్స్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ మనోహర్ ఉన్నారు.

# సింగరేణి ఇచ్చే విందులను వ్యతిరేకిస్తున్నాం...




రామగుండం అక్టోబర్ 10 (నిజం చెపుతాం):
అర్జీ1, బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు అరేపెల్లి రాజమౌళి,మెండె శ్రీనివాస్ సింగరేణి వ్యాప్తంగా సంస్థ నిధులతో కార్మికులకు యాజమాన్యం ఇవ్వాలి అనుకుంటున్న విందులను వ్యతిరేకిస్తున్నామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అర్జీ1, బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి,మెండె శ్రీనివాస్,తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులు ద్వారా సింగరేణి యాజమాన్యం విందులను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నదని దీనిని సిఐటియు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.సింగరేణి సొమ్ముతో రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక నాయకుల ద్వారా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని చూస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించి అప్పుడు సింగరేణి కార్మికులకు విందు ఏర్పాటు చేయాలని ఆ విందులో స్థానిక శాసనసభ్యులు మంత్రులు ముఖ్యమంత్రులు కూడా సహపంక్తి భోజనాలకు రావచ్చని అప్పుడు కార్మిక వర్గం మనస్ఫూర్తిగా వారిని ఆహ్వానిస్తుందనన్నారు.ఇప్పటికే లాభాలు బోనస్ చెల్లించడానికి సింగరేణి యాజమాన్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నదని ఇప్పటికైనా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం కలిసి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి బకాయిలు వసూలు చేయాలని అప్పుడే సింగరేణి మనుగడ కొన సాగిస్తుందని లేనట్లయితే ఇలాంటి విందులతో తప్పుడు నిర్ణయాలతో తెలంగాణకే వెన్నెముక దక్షిణాది పరిశ్రమల ఆయూవుపట్టు ఐన సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని యాజమాన్యం గ్రహించాలని.కార్మికులకు కావలసింది విందు భోజనాలు కాదు కార్మికుల చిరకాల కోరిక సొంతంటి పథకం అమలు,అలవెన్స్ లపై ఇన్కంటాక్స్ రద్దు, మారుపేర్ల సమస్య పరిష్కారం,సింగరేణి సంస్థ రక్షణ కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

# మానుకోట పట్టణంలో రద్దీని నియంత్రించలేకపోతున్న ట్రాఫిక్ పోలీసులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10, (నిజం చెపుతాం):
ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు ప్రయాణికులు రైల్వే స్టేషన్ కు వెళ్లాలంటే ట్రాఫిక్ తో యుద్ధం చేయవలసి వస్తుంది.బిఒకవైపు రోడ్డుకు అడ్డంగా నిలబెట్టే ఆటోలు. బిమరొకవైపు భవన నిర్మాణ కార్మికులు మెయిన్ రోడ్లకు అడ్డంగా నిలబడి జరగరు.బికొత్త బజారు నెహ్రూ బొమ్మ వద్ద నుండి రైల్వే స్టేషన్ వరకు విపరీతమైన రద్దీతో ఒకవైపు, మరొకవైపు ఇండియన్ బ్యాంక్ ముందు ద్విచక్ర వాహనాలతో రోడ్డుకు అడ్డంగా నిండి ప్రయాణికుల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బంది జరుగుతుంది.బికోర్టు రోడ్డు మొదలుకొని రామ మందిరం వరకు రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు అమ్మేవారు, పండ్లు అమ్మే తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలతో నిండి ఉంటుంది.బిఎమ్మార్వో ఆఫీస్ మొదలుకొని ప్రభుత్వ ఆసుపత్రి వరకు మెయిన్ రోడ్ లో వెళ్లాలంటే ఎక్కడ ఏ యాక్సిడెంట్ అవుతుందో అని భయాందోళన చెందవలసి వస్తోంది. రోడ్డుకు ఇరువైపు గప్చుప్ బండ్లు, పండ్ల దుకాణాలు, ఉండడం వల్ల ప్రయాణికుల ఇబ్బందులు వర్ణనాతీతం. బిఇక పాత బజారు రైల్వే స్టేషన్ నుండి మొదలుకొని బస్ స్టాండ్ వరకు ప్రయాణికు లే కానీ, పాదాచారులు కానీ, ద్విచక్ర వాహనదారులే కానీ ప్రయాణించేయాలంటే యుద్ధ రంగంలో యుద్ధం చేసి గెలిచినట్టే అవుతుంది. బిఇక రైల్వే అండర్ బ్రిడ్జి ఈవతల, అవతల వైపు ద్విచక్ర వాహనాలే కానీ, ఫోర్ వీలర్ సే కానీ వెళ్లి క్రాస్ తిరగాలనుకుంటే ఎక్కడ యాక్సిడెంట్ అవుతుందో అనే భయం. ఇక్కడ ట్రాఫిక్ పోలీసుల నియంత్రణ ఎప్పుడో ఒకసారి తప్ప అసలు ఉండదు.ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్ల, ట్రాఫిక్ ను కంట్రోల్ చేయలేకపోవడం వల్ల ప్రజలు ఈ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పలు సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఈ ట్రాఫిక్ ఇబ్బందులపై కఠినమైన ఆంక్షలు పెడితే తప్ప పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పవని ప్రజా విమర్శ.మరి ఈ పరిస్థితి మహబూబాబాద్ పట్టణంలో ఉందా? ఇలాంటి వాటిని ఎవరు నియంత్రించాలి. ఇది ట్రాఫిక్ పోలీసు వారి డ్యూటీ కాదా? అయ్యా! జిల్లా ఎస్పీ గారు?ఒక్కసారి మహబూబాబాద్ పట్టణంలోని ట్రాఫిక్ ని పరిశీలించి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటే తప్ప ట్రాఫిక్ నియంత్రణ జరగదని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహబూబాబాద్ పట్టణంలో రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10, (నిజం న్యూస్).
మహబూబాబాద్ పట్టణంలోని కొత్త బజారు, పాత బజారు మెయిన్ రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రతరంగా ఉన్నా యని పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని దుకాణదారుల ముందు లారీలు నిలపడం గంటల తరబడి దుకాణదారుల సరుకులను అన్లోడ్ చేయడం వలన మెయిన్ రోడ్లు బ్లాక్ అయి ప్రజలకు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు. రోడ్లకు ఇరువైపున ద్విచక్ర వాహనాలు నిలపటం కొన్ని బ్యాంకుల ముందు, హాస్పిటల్లో ముందు మెయిన్ రోడ్ల పక్కలకు ఆపడం వలన పాదాచారులకు ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులుకలుగుతున్నాయి.ఇక ఆటోల విషయానికొస్తే ఎక్కడపడితే అక్కడ మెయిన్ రోడ్లపై ఆపి ప్రయాణికులను ఎక్కించుకోవడం, దింపడం వలన ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నా యి. ఆటో వారిని కొద్ది పక్కకు జరగండి అని ప్రయాణికులు అడిగితే వారి తోటి గొడవ పడుతున్నారు. ఆటో యూనియన్ నాయకులను పోలీసు ఉన్నతాధికారులు పిలిపించి వారితో సంప్రదించి కొన్ని అడ్డాలను వారికి కేటాయిస్తే పట్టణంలో ఎక్కువ శాతం ట్రాఫిక్ ఇబ్బంది తొలగించినట్లు అవుతుందని పట్టణ ప్రజల అభిప్రా యం .పట్టణంలో కొత్త బజార్లో పాత బజార్లో కూరగాయల మార్కెట్లు ఉన్న కూడా రోడ్లమీద కూరగాయల, పండ్ల దుకాణాలు పెట్టి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగజేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఉదయం డ్యూటీ కి రావడం, రోడ్ల మీద నిలబడటం ఒక్క ఆటోను కానీ, భవన నిర్మాణ కార్మికులను కానీ, పండ్ల దుకాణదారులనే కానీ, కూరగాయల వాళ్ళనే కానీ పక్కకు జరిపిన పాపాన పోవడం లేదు. ఇక ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ జీబులో కూసోని కుయ్ కుయ్ అనే హారం ఇచ్చుకుంటూ పోతున్నా కూడా రోడ్లకు అడ్డంగా నిలబడ్డ ఆటోలే కానీ, ద్విచక్ర వాహనదారులే కానీ, తీసిన పాపాన పోవడం లేదు. ఇలాంటి అప్పుడు ట్రాఫిక్ పోలీసులు ఉండి ఎందుకు? లేక ఎందుకు? ఈ ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రించాలి అని అనుకుంటే గంటల వ్యవధిలో పట్టణంలోని మెయిన్ రోడ్లు ట్రాఫిక్ నియంత్రణలో ఉండదా? ఉదయం రైల్వే ప్రయాణికులు పడే ఇబ్బందులు గమనిస్తే ఒకవైపు ఆటో వాళ్ళు, మరోవైపు హెూటల్ వాళ్ళు, రోడ్ సైడ్ పండ్ల దుకాణం దారులు, భవన నిర్మాణ కార్మికులు వీరందరినీ దాటుకుని ట్రైన్ ఎక్కాలి. కొన్నిసార్లు ఈ ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల ఫ్యామిలీ ల తోటి వెళ్లే ప్రయాణికులకు రైలు మిస్ కూడా అవుతున్నాయి. పట్టణంలోని పర్మనెంట్ దుకాణదారులు తమ సరుకులను దింపుకోవడానికి తమ దుకాణాల ముందే పెద్ద పెద్ద లారీలను ఆపడం వలన ట్రాఫిక్కు విపరీతమైన ఇబ్బంది జరుగుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణదారు

# ఆర్ ఎఫ్ సి ఎల్ ఛైర్మన్, ఎండి ని కలిసిన రామగుండం నగర మేయర్



రామగుండం అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,జనావాసాల మీదుగా ప్రవహిస్తున్న మురుగు నీటి కాలువలోకి,ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న విష రసాయన వ్యర్థాలు వదలకుండా..తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శరవణన్ కలిసిన, రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్. కార్పొరేటర్లు మహంకాళి స్వామి,బొంతల రాజేష్, ముస్తఫా తదితర నాయకులు కోరారు. బుధవారం ఆర్ ఎఫ్ సి ఎల్ ఫ్యాక్టరీ సందర్శనకు విచ్చేసిన ఆయనను రామగుండం ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు కలిసి,వినతి పత్రం సమర్పించారు.ఆర్ ఎఫ్ సి ఎల్ కారణంగా వాయు,జల,శబ్ద కాలుష్యంతో బాధపడుతున్న వీర్లపల్లి కి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరారు.స్థానికులకే ఫ్యాక్టరీ లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.సామాజిక భాద్యతగా ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

# అనుమతి లేని కట్టడాన్ని కూల్చేసిన రామగుండం నగరపాలక సంస్థ



రామగుండం అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
గౌతమి నగర్ లో అనుమతి లేని కట్టడాన్ని, రామగుండం నగర సంస్థ కూల్చివేసింది.పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు,రామగుండం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది బుధవారం ఉదయం గౌతమి నగర్ లోని, ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో పర్లపెల్లి సందీప్ అనే వ్యక్తి నిర్మిస్తున్న అనధికార కట్టడాన్ని కూల్చివేశారు.నోటీస్ జారీ చేసినప్పటికీ సదరు భవన నిర్మాణ యజమాని స్పందించలేదని,పట్టణ ప్రణాళికా విభాగం ఎ సి పి

# కలెక్టరేట్లో రాలిన జాతీయ జెండా.

బిఖాళీగా దర్శనమిస్తున్న జండా స్థంభం.
బినెల రోజులు దాటిన తిరిగి ఏర్పాటు చేయని వైనం.
బిచోద్యం చూస్తున్న అధికారులు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10,(నిజం చెపుతాం):
జాతీయ జెండా అనేది దేశపు గుర్తింపు, సార్వభౌమత్వానికి చిహ్నం. సాధారణంగా ఇది ప్రాతినిధ్యం వహిస్తున్న దేశపు చరిత్ర, సంస్కృతి, విలువలను సూచించే విలక్షణమైన రంగులు, నమూనాలు, చిహ్నాలతో కూడిన దీర్ఘచతురస్రాకార వస్త్రం. జెండాను సాధారణంగా ప్రభుత్వ భవనాలు, కలెక్టర్ ?కార్యాలయంలో ఎగురవేస్తారు. ?కలెక్టర్ కార్యాలయాల్లో నిత్యం ప్రతిరోజు రెపరెపలాడుతూ ఉంటుంది. కానీ మహబూబాబాద్ కలెక్టరేట్లో మాత్రం వాతావరణంలో సంభవించిన పరిణామాల నేపథ్యంలో గాలి దుమారంలో వైర్లు తెగి జాతీయ జెండా నేలకు రాలిపోయింది. ఈ ఘటన జరిగి సుమారు నెలరోజులు కావస్తున్న నేటికీ ఆ స్థానంలో జాతీయ జెండాను ఏర్పాటు చేయలేదు. దీంతో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఖాళీ స్తంభాన్ని చూసి నివ్వెర పోతున్నారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడనాడి తక్షణమే జాతీయ జెండాను తిరిగి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# 1962 సంచార పశు వైద్య వాహనాన్ని తనిఖీ చేసిన మేనేజర్ భవేశ్ మిశ్రా



ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:
ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల కేంద్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో మూగ జీవాలకు,ప్రాణదాతలుగా నిలుస్తూ ఆపద్బాంధవులుగా నిలుస్తున్న 1962 సంచార పశు వాహన వైద్య సేవలను రాష్ట్ర మేనేజర్ భవేశ్ మిశ్రా ఉమ్మడి వరంగల్ జిల్లా, ములుగు జిల్లా మేనేజర్ తో కలిషి తనిఖీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 1962 సంచార పశు వైద్యసేవలను రైతులు వినియోగించుకోవాలని తెలిపారు.అలాగే సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి సకాలంలో స్పందించి. సేవాలందించాలనిసూచించారు.అనంతరం వాహనంలో పలు రికార్డులను తనిఖీ చేసి వాహనాన్ని పరిశుభ్రంగా ఉంచులోవాలని,మూగ జీవాల వైద్య సేవలకై కావాల్సిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని,కాలం చెల్లిన మందులను ఉంచుకోరాదని సూచించారు.ఈ తనిఖీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా 108,102,1962 ల కార్యనిర్వహణాధికారి శివకుమార్,ములుగు జిల్లా మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ వాహన సిబ్బంది డాక్టర్ అనూష,పారవేట్ ధనుంజయ్, కెప్టెన్ రవితేజ,హెల్పర్ శ్యామ్ ఉన్నారు.

# 1962 వాహనాన్ని అకస్మిక తనిఖీ చేసిన అధికారులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) అక్టోబర్ 10:
భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి 1962 అంబులెన్సని తెలంగాణ రాష్ట్ర పశు వైద్య శాఖ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ బగేష్ మిశ్రా మరియు వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ ఆకస్మిక తనికి చేయడం జరిగింది. అదేవిధంగా వారి యొక్క పనితీరు, రికార్డులను పరిశీలించి మరియు మూగ జీవాలకు తగిన మెరుగైన వైద్యం అందిస్తూ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ఇంకా మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఇప్పుడు ఉన్నటువంటి అధునాతన టెక్నాలజీ తో పాటు సూచనలు చేస్తూ అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఈ ఉచిత పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మెరుగు నరేష్, పారావేట్ రమేష్, పైలట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో పోలీస్ అవుట్ పోస్ట్ సేవలు ప్రారంభం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10,(నిజం చెపుతాం):
మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో అవుట్ పోస్ట్ పోలీస్ సేవలు పునః ప్రారభించిన డి.ఎస్.పి తిరుపతి రావు, సి ఐ దేవేందర్ లకు వైద్య సిబ్బంది తరుపున సత్కరించిన సి ఎస్, ఆర్ ఎం ఓ డాక్టర్ జగదీశ్వర్, ఆస్పత్రి సిబ్బంది.

# నిరుద్యోగులను ప్రయోజకులను చెయ్యడమే లక్షం

ఆశయ గ్రంధాలయా నిర్మాణ కర్త దూపటి సతీష్.
ఏటూరునాగారం(చిన్నబోయినపల్లి) అక్టోబర్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:



నిరుద్యోగులను ప్రయోజకులుగా తీర్చిదిద్దుతామని తీసుకున్న దృఢ సంకల్ప నిర్ణయమే ఈ గ్రంధాలయా నిర్మాణం అని చిన్నబోయినపల్లి గ్రామం గ్రంధాలయా ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో దూపటి సతీష్ మాట్లాడుతూ తన సొంత డబ్బులతో నిర్మించిన గ్రంధాలయం నేడు ఉన్నత చదువులకై, ఉన్నతమైన స్థానంలో నిలపెట్టే ఉద్యోగం అని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ తన సొంత ఖర్చుతో నిర్మించిన గ్రంధాలయంలో యువతి,యువకులు ఈ ఉచిత అవకాశాన్ని వినియోగించుకొని వేళా రూపాయల ఖర్చును ఆదా చెయ్యడమే కాకుండా పట్టణాలకు వెళ్లి అవస్థలు పడకుండా గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి వీలుగా ఉండాలని నా వంతుగా సహకారం అందించడానికి నాలో వచ్చిన ఆలోచనే ఈ గ్రంధాలయా నిర్మాణం అని అన్నారు.నేను ఏర్పాటు చేసిన ఈ గ్రంధాలయం ద్వారా కొంతమందికి అయిన ఉగ్యోగాలు వస్తే వారితో పాటు వారి కుటుంబాలు కూడా భావి తరాలకు స్ఫూర్తిగా బ్రతుకుతాయని అన్నారు.గత కొన్ని నెలలుగా గ్రంధాలయంలో కావాల్సిన పోటీ పరీక్షల పుస్తకాలు ఏర్పాటు చేశామని, ఇందులో విద్యను నేర్చుకున్న ప్రతి నిరుద్యోగ ప్రభుత్వ ఉద్యోగిగా తిరిగిరావాలనే ఆశయంతో సన్నద్ధం కావాలని సూచించారు.ఇటీవలే డిఎస్సి ఫలితాల్లో నిరుపేద కుటుంబం నుండి వచ్చిన అఖిల్ ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించడం మాకు చాలా గర్వాంగ ఉందని కొనియాడారు.తనలాగే అందరూ అఖిల్ ని ఆదర్శంగా తీసుకొని మంచి స్థానంలో నిలపడాలని కోరారు.అనంతరం అఖిల్ మాట్లాడుతూ నేను ఈ ఉద్యోగం సాధించడంలో నాకు మొదటి నుండి సూచన సలహాలు చేస్తూ, సతీష్ అన్న చేసిన సహాయ సహకారం వలనే నేను ఈ ఉద్యోగం సాదించానని అఖిల్ అన్నారు.ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంధాలయంలో చదువుకుని వ్యక్తుల్లో మరో ఇద్దరు ఉపాధ్యాయులు, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారని కొనియాడారు.అనంతరం ఆశయ గ్రంధాలయం నిర్మాణ కర్త సతీష్, టీచర్ ఉద్యోగం సాధించిన అఖిల్ ని గ్రామ సర్పంచ్ చేలా వినయ్, మరియు అధివరకే వివిధ శాఖల్లో ఉద్యోగాలు సాధించినవారు,గ్రామ పెద్దలు,యువకులు సన్మానించారు.

# గార్ల మండల ఎరువుల వ్యాపారస్తుల సంఘం ఏర్పాటు



గార్ల, అక్టోబర్ 10, నిజం న్యూస్:-
స్థానిక వర్తక సంఘం లో ఎరువుల వ్యాపారస్తుల సమావేశం అక్టోబర్ 10 న ఏర్పాటు చేసుకొని నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది.ఫెర్టిలైజర్స్ అండ్ ఫేస్ట్ సీడ్స్ అధ్యక్షుడు గా లింగాల ఉమేష్ ప్రధాన కార్యదర్శి గా దార్న వీరన్న కోశాధికారిగా గట్టు నరేందర్ నీ ఎన్నుకోవడం జరిగింది.పంటలు సమృద్ధిగా పండాలని, రైతన్నలు సుఖ సంతోషాలతో ఉంటేనే అందరూ సంతోషంగా ఉండాలని తెలిపారు. అనంతరం కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు డీలర్ మిత్రులందరికీ నూతన కమిటీ ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ సమావేశం లో పుల్లకండం విద్యాసాగర్ , మనోజ్ కుమార్, పునెం శ్రీనివాస్, సురేష్, తిరుపతి రావు, లింగాల భాస్కర్, మాలోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు నెలల గర్భిణికి పురుడుపోసిన అంబులెన్స్ టెక్నిషియన్.

ఆనందం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు.



ఏటూరునాగారం(తాడ్వాయి) అక్టోబర్10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:
ములుగు జిల్లా సమ్మక్క సారాలమ్మ తాడ్వాయి మండలం లోని మారుమూల గిరిజన ప్రాంతమైన రంగపురం గ్రామానికి చెందిన ఇర్ప మహేశ్వరి 25 సంవత్సరాల గర్భిణికి పురిటినొప్పులు రావడంతో దగ్గర్లోని 108 అంబులెన్స్ కి స్థానిక ఆశ వర్కర్ సహాయం తో సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి బయలుదేరి గర్భిణీ స్త్రీని పరీక్షించగా 7 నెలల గర్భిణీ అని తెలియాయడంతో ఈఆర్సిపి డాక్టర్ మౌనిక సూచనలతో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యసేవలకై ములుగు జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో చల్వాయి గ్రామ శివారులో పురిటినొప్పులు అధికం అవడాన్ని గమనించిన ఈఎంటి శివలింగంప్రసాద్ చాక చక్యంగా వ్యవహరించి ఉమ్మనీరు తక్కువగా ఉన్న 7 నెలల గర్భిణీ స్త్రీకి సుఖ ప్రసవం చేసి మగ బిడ్డకు పురుడుపోశాడు.తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నవాళ్లను కావాల్సిన వైద్య సేవలు అందిస్తూ మెరుగైన వైద్యకోసం ములుగు జిల్లా ఆసుపత్రికి టీసుకెళ్లి వైద్యులకు జరిగిన విషయాన్ని వివరించి అడ్మిట్ చేశారు.ఉమ్మనీరు తక్కువగా ఉంది
నవమాసాలు నిండని గర్భిణికి పురిటి నొప్పులు రావడం తో ఆందోళనకు గురైన గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు సుఖ ప్రసవం చెయ్యగా ఆనందం వ్యక్తం చేసి 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఆపదని తెలిసి తక్షణమే స్పందించి రెండు ప్రాణాలను కాపాడిన అంబులెన్స్ సిబ్బందిని జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ చంద్రశేఖర్ అభినందించారు.

## బడాఖాన విందు వద్దు - 33 వేల కోట్ల బకాయిలు చెల్లిస్తేనే ముద్దు: బి.ఎం.ఎస్



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ (నిజం చెబుతాం ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి యాజమాన్యం సామూహిక భోజనాల పేరుతో, కార్మికుల దృష్టి మరలచే ప్రయత్నం చేస్తుంది. సింగరేణి కార్మికులు బొగ్గు గనుల, డిపార్ట్మెంట్ల వద్ద కార్మికులే " దసరా నవరాత్రులు" ఘనంగా జరుపుకొని "విందు భోజనాలు" ఏర్పాటు చేసుకునే సాంప్రదాయం ఉంది. కాబట్టి విందు పేరుతో కార్మికుల కష్టార్జితంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. కావున సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్-బిఎంఎస్, బడాఖానా విందును వ్యతిరేకిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 33 వేల కోట్ల బకాయిలు సింగరేణికి చెల్లించాలి. సంస్థకు మరియు కార్మికులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించాలి. "33 వేల కోట్ల బకాయిలు సింగరేణికి చెల్లిస్తే బ్యాంకులో డిపాజిట్ చేసుకున్న ప్రతి సంవత్సరము 3000 వేల కోట్ల "రూపాయలు వడ్డీ రూపంలో వస్తుంది. అందులో 33 % కార్మికుల వాటా బోనస్ గా సుమారు 900 కోట్లు వస్తుంది.అంటే ప్రస్తుతం కార్మికుల వాటా గా వస్తున్న బోనస్సుకు అదనంగా ప్రతి కార్మికుడికి కనీసం "రెండు లక్షల" రూపాయల లాభాల వాటా బోనస్ వస్తుంది. ఈ ఇట్టి విషయాన్ని గుర్తింపు మరియు ప్రాతినిత్య సంఘాలు ఏఐటీయూసి ఐ ఎన్ టి యు సి ప్రభుత్వము తో కలసి కార్మికులను మోసం చేస్తున్నారు.కావున బిఎంఎస్ ఈ విందు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తుంది.చాట్ల అశోక్, కేంద్ర ఉపాధ్యక్షుడు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంగం ఏబీకేఎంఎస్- బి ఎం ఎస్

## నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సేవలను ప్రారంభించామని పెద్దపల్లి ఎమ్మెల్యే అన్నారు



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (నిజం చెపుదాం):- కరీంనగర్ నుండి ప్రారంభమై ఓదెల మండలంలో రూపునారాయణపేట, శానగొండ, పాత్కపల్లి గ్రామాల మీదుగా సుల్తానాబాద్, జమ్మికుంట వరకు బస్సు రవాణా సదుపాయాన్ని గురువారం రోజున ఉదయం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను,గ్రామస్తులు, నాయకులు పుష్పగుచ్చంతో ఘనంగా స్వాగతం పలికారు.గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన గౌరవ ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం రేవంత్ సర్కార్ తోనే సాధ్యమైందని ఎమ్మెల్యే అన్నారు. రూపునారాయణపేట, గొల్లపల్లి గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేదని ప్రజలు నా దృష్టికి తీసుకురాగా హుజురాబాద్ డిపో మేనేజర్ తో మాట్లాడి జమ్మికుంట గుంపుల మీదుగా ఇందుర్తి, బయమ్మపల్లి, శానగొండ, గొల్లపల్లి, రూపునారాయణపేట మీదుగా పాత్కపల్లి, మడక కనగర్తి మీదుగా సుల్తానాబాద్, కరీంనగర్ బస్టాండుకు చేరుకుంటుందన్నారు. బస్సు సౌకర్యాన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దసరా తర్వాత రూపునారాయణపేట, బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోని రెండు సంవత్సరాలలోనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసుకుంటామని తెలిపారు. రూపునారాయణపేట, గొల్లపల్లి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ పై ప్లైఓవర్ నిర్మాణానికి అధికారులు సర్వే నిర్వహించారని త్వరలోనే ప్లైఓవర్ పనులు ప్రారంభం అవుతుందన్నారు. మారుమూల గ్రామాల్లోని ఉన్న ప్రజలందరికీ రవాణా సౌకర్యం సులభతరం చేయడానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు.అనంతరం వారు ప్రారంభించిన నూతన బస్సులో మొదటి టికెట్ తీసుకొని కొంత దూరం ప్రయాణించినారు. ఈ కార్యక్రమంలో ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ సంఘం ఊరుకొండ మండల అధ్యక్షునిగా గోవింద శ్రీనివాసులు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక



ఊరుకొండ న్యూస్ అక్టోబర్ 10 (నిజం చెపుదాం):- నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షుడిగా గోవిందు శ్రీనివాసులు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు జిల్లా అధ్యక్షులు లాలు యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోవింద్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యాదవులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసం తన వంతు కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, విష్ణు యాదవ్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం.....



తల్లాడ అక్టోబర్ 10 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా ఎడిషనల్ కలెక్టర్ శ్రీ మధుసూధన నాయక్ ను మర్యాదపూర్వకంగా హ్యూమన్ రెన్స్ ఫౌండేషన్ టీం వారు కలవడం జరిగినది. ఈ సందర్భంగా టీం సభ్యులు అడిషనల్ కలెక్టర్ గారి తో మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళ లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం వారు తీసుకురావడం జరిగినది ఈ చట్ట ప్రకారము ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ప్రభుత్వ కార్యాలయం నందు మహిళలు పని చేస్తుంటే అక్కడ ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నటువంటి సిబ్బందితోపాటు ఈ చట్టములమీద అవగాహన కల్పించినటువంటి సోషల్ వర్కర్ ను కమిటీలో సభ్యుడుగా నియమించమని కేంద్ర ప్రభుత్వం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఈ సమాచారాన్ని పంపించి ప్రజల సౌకర్యార్థం ఇంటర్నల్ కమిటీ వేయవలసిందిగా అర్జీ రూపంలో టీం వారు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఇన్చార్జి చిన్న యేసు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ నేషనల్ ప్రెసిడెంట్ బొడ్డపాటి దాసు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



టేకులపల్లి అక్టోబర్ 10 (నిజం చపుతాం న్యూస్) ఆకేసి ఒక్కేసి పువ్వేసి చందమామ...ఒక్క జాములై సందమామ... చూడ జాములై సందమామ.. శివుడు రాకపై సందమామ.... అంటూ తెలంగాణ ప్రత్యేక పండుగైనా బతుకమ్మ పండుగ వేడుకలు గురువారం మండల వ్యాప్తంగా పరిసర గ్రామాల్లో ఘనంగా జరిగాయి. వివిధ ప్రాంతాల నుండి మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలివచ్చి బస్టాండ్ సెంటర్, కోదండ రామాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ గాట్ వద్ద బతుకమ్మ ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు. ఇనుప మోరి వాగు కాస్త పూల వాగుగా మారింది.ఈసారి వేడుకల్లో నృత్యాలు, మహిళా కళాకారునిల కోలాటం ఆటలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య దంపతులు కోలాటం ఆటలతో కాసేపు సందడి చేశారు. పోలీస్ సిబ్బంది, సింగరేణి అధికారులతో పాటు స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి వేడుకల్లో జోష్ నింపారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ సురేష్ ల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి
ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి



(బుగ్గారం)జగిత్యాల (నిజం చెబుతాం ): బీశాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, అలాగే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి అన్నారు.గురువారం బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామంలో బతుకమ్మ , దసరా పండుగలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని గ్రామస్తులతో శాంతి సమావేశాన్ని బుగ్గారం ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులనుద్దేశించి ధర్మపురి సిఐ మాట్లాడుతూ దసరా , బతుకమ్మ పండుగల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. స్నేహపూర్వక వాతావరణంలో ప్రజలు కలిసి మెలిసి ఉండాలని సీఐ సూచించారు.ధర్మపురి సర్కిల్ పరిధిలోని ప్రజలకు సీఐ ముందుగా "దసరా" శుభాకాంక్షలు తెలిపారు.బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన ఉపేక్షించేది లేదన్నారు.అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఏవైనా సమస్యలు0టే పోలీసు స్టేషన్ కు వచ్చి తనను నేరుగా కలువవచ్చని పేర్కొన్నారు. విజయదశమి పండుగను ప్రజలంతా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు

## శ్రీశ్రీశ్రీ దుర్గ దేవి అలంకరణ అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 9 (నిజం చెపుదాం):- ఉప్పల్ భగయత్ హెచ్ఎండి లేఔట్ నందు అతి పురాతనమైన ఆలయం నందు స్వయంబుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం భక్తులకు అమ్మవారు శ్రీ శ్రీ శ్రీ దుర్గదేవి అలంకరణ అవతారంలో దర్శనమిచ్చారు, పూజల అనంతరము మహిళా భక్తుల చేత కుంకుమార్చన జరిగింది, అనంతరం అన్నదాతలు బొమ్మల సుధాకర్ మరిపడగ రమాకాంత్ రెడ్డి వక్కపట్ల సతీష్ బాబు కురాటి వెంకట సుబ్బారావు, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అశేష భక్తజనం పాల్గొన్నారు,ఆలయ అర్చకులు చిర్వ సుమన్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య ముదిరాజ్ , కంచ మీది రవీందర్ కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రమాకాంత్ రెడ్డి, బొమ్మల సుధాకర్, షామీర్పేట రాకేష్ రెడ్డి, పూజల ప్రభాకర్ చింతల నరసింహారెడ్డి, రెడ్డి గారి సంజీవరెడ్డి, బెల్లంకొండ మల్లేష్ , ఏలూరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా కి సంతాపం అజయ్...



తల్లాడ అక్టోబర్ 10 (నిజం న్యూస్) :- ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా గారు మృతి చెందడం పట్ల తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వారాల అజయ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత దేశం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని, రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు అని అజయ్ పేర్కొన్నారు. గొప్ప మేధావి, మానవతావాది అయిన రతన్ టాటా గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.

## బతుకమ్మ సంబరాలు డేగ కన్నుతో పర్యవేక్షణ ...

అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవు...
వివరాలు వెల్లడించిన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ పెద్దపల్లి జిల్లా ప్రతినిది



అక్టోబర్10 (నిజంచెపుతాం):- సద్దుల బతుకమ్మతో పాటు దసరా వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ కోరారు. పెద్దపల్లి ఏసీపీ కార్యాలయంలో ఏసిపి గజ్జి కృష్ణ మీడియా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రజలు సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశాల మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.


సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగే ప్రదేశంలో పోలీసులు మఫ్టీలో ఉంటారని స్త్రీల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. దసరా వేడుకల రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేశామని అన్నారు కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ దసరా ఉత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 ( నిజం చెబుదాం): ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు ఎంతో సందడిగా సాగుతున్నాయి. ఈరోజు శ్రీమతి జయంతి నారాయణ గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో గణపతి స్తుతి, మండూక శబ్దం, నారాయణీయం, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, నటరాజ స్తుతి, , అన్నమాచార్య కీర్తన, త్యాగరాజ కీర్తన, తిల్లాన అంశాలను సాత్వి , నైవేద్య, తేజస్వి, ధన్విత, శ్రీనిధి, నిఖిల చాందిని, సృజన , భవ్య, స్వాతి, ఆరాధ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ఈరోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో ఆడుకున్నారు.

## రాజన్న ఆలయంలో మహాగౌరీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



వేములవాడ,అక్టోబర్ 10, (నిజం చెపుతాం): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు మహాగౌరీ అవతార అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్థానాచార్యులు అప్పాల బీమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు, శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి చతుషష్టి పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో గాయత్రి జపం, చండీ హెూమం, గాయత్రి హవనాన్ని వేదమంత్రాలతో నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి వద్ద దుర్గాష్టమి సందర్భంగా శ్రీ చండీ కలశ ప్రతిష్ట, చండీ హవన కార్యక్రమాలు జరిగాయి. రాత్రి మహిషాసుర మర్దిని అమ్మవారికి మహా పూజ జరుగుతుంది.

## సుందరయ్య నగర్, కనకదుర్గ అమ్మవార్లను దర్శించుకున్న ఎస్ఐలు







ఎస్సైలు మెడ ప్రసాద్, రంజిత్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి
అక్టోబర్ 10 (నిజం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరులో దేవీ నవరాత్రులను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న సుందరయ్య నగర్ ఉత్సవ కమిటీ, దేవీ నవరాత్రులను నిర్వహిస్తున్న మండపాలను మణుగూరు ఎస్సైలు మేడ ప్రసాద్, రంజిత్ కుమార్ ఇరువురు దర్శించుకున్నారు.మహెూత్సవానికి హాజరైన ఎస్సై మెడ ప్రసాద్, ఎస్సై రంజిత్ కుమార్ అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం ఆర్ఆర్ ఉత్సవ కమిటీ వారు శాలువాలతో సత్కరించారు. ప్రతి దసరాకు దేవీ నవరాత్రుల నిర్వహిస్తున్న కమిటీలను ఎస్ఐలు అభినందించారు ఇలా అమ్మవారిని అందరూ ఏకమై పూజిస్తూ కలిసిమెలిసి ఉండాలని ఆయన అన్నారు. తదుపరి ఎస్సైలు మాట్లాడుతూ నవరాత్రులు పూజించిన అమ్మవారిని ఊరేగింపు చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీలు దగ్గరుండి చూసుకోవాలని జాగ్రత్తలు వహించాలని ఉత్సవ కమిటీలకు సూచించారు. అదేవిధంగా శుక్రవారం రోజు మార్వాడి వారి సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది అందరూ అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయగలరని ఉత్సవ కమిటీ ఈ కార్యక్రమంలో సుందరయ్య నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుధా వెంకటేశ్వర్లు సత్యానారాయణ మేదరమెట్ల యాదగిరి నక్క సురేష్ శ్రీను నగేష్ ఎడారి శ్రీను ప్రసాదు ల్యాబ్ వెంకట్ ధరణి అశోక్ నాగరాజు బంకుశివ చక్రధర్ సంతు బంటి బాలాజీ కృష్ణమోహన్ సత్యనారాయణ మధు వీరయ్య రామ లక్ష్మి దేవి మాధవి సోనీ లక్ష్మీ స్వాతి సూర్య కళ భాగ్య రేణుక నాగలక్ష్మి ఉమేష్ చంద్ర ఉషా కిరణ్ ధర్మ తేజ నవీన్ కేశవరావు నరసింహారావుభక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో మునిసిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇప్పటి వరకు పరిష్కరించిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, ఇంకా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రారంభించాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు వారి లాగిన్ పరిధిలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారం ఉన్న లేఔట్ల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, లాగిన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు.సమావేశంలో వనపర్తి మునిసిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నారాయణకు ఘన సన్మానం



అచ్చంపేట ప్రతినిధి అక్టోబర్ 10 (నిజం చెపుతాం ):-
అచ్చంపేట పట్టణం విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మంతటి. నారాయణ ని పూలమాల,శాలువతో ఘనంగా సన్మానించడం జరిగిందని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు.విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ ఏ పాఠశాలలో పనిచేసిన అక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పాఠశాలకు విద్యార్థులకు కావలసిన భౌతిక వనరులను కల్పించి విద్యార్థుల సర్వతోన్నత అభివృద్ధికి తోడ్పడినాడని తెలిపారు.నేను తాడూరు పాఠశాలలో పనిచేసే సమయంలో నారాయణ కొరటికల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచున్నారు.మా పాఠశాల నుండి కొరటికల్ పాఠశాలకు విద్యార్థులకు ఆటల సామాగ్రి, కుట్టు మిషన్లు బీరువాలు ఎస్పీజీఈఎల్ పథకం కింద విద్యార్థులకు ఇప్పించడం జరిగిందన్నారు. నారాయణ ఏ పాఠశాలలో పనిచేసిన ఆ విద్యార్థులకు టై బెల్టులు, గుర్తింపు కార్డులు, మధ్యాహ్న భోజన పథకానికి ప్లేట్లు,గ్లాసులు అదేవిధంగా విద్యార్థులకు బూట్లు పాఠశాలకు సౌండ్ సిస్టం బెంచీలు కుర్చీలు టేబుల్స్ బీరువాలు దాతల నుండి ఇప్పించడం జరిగిందన్నారు. హరితహారంలో భాగంగా యుపిఎస్ పల్కపల్లి పాఠశాలలో దాదాపు 700 ల వివిధ రకాల మొక్కలను నాటించడం జరిగిందని అన్నారు.నారాయణ జిల్లా,రాష్ట్ర,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల నుండి దాదాపు 30 అవార్డులు పొందినారని అన్నారు. రిటైర్డ్ అయిన తర్వాత కూడా నాగర్ కర్నూల్ డి. ఈ.ఓ ఆఫీసులో జిల్లా మానిటరింగ్ అధికారిగా పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడినాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జంగిరెడ్డి,ప్రభాకర్, కుమారస్వామి,సాయిలు, జగాల్ రెడ్డి,కాజా మహినుద్దీన్,శంకర్, రామస్వామి, రామచంద్రయ్య,గఫార్, రామచంద్రారెడ్డి,ముత్యాలు,యూసుఫ్, బాలేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధ పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆకాంక్షించారు.నవరాత్రి వేడుకల్లో భాగంగా 8వ రోజు అయిన దుర్గాష్టమి రోజు విజయదశమి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాయుధ దళ పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ దంపతులు సతిసమేతంగా కలిసి జిల్లా పోలీసు ఆయుదాలకు, వాహనాలకు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో పోలీసులు ఆయుధాలకు,వాహనాలకు, ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలని బ్రాహ్మణులు మంత్రోచ్చారణాలతో పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో,నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసు ఆయుధాలకు వాహనాలకు పూజలు నిర్వహించడం జరిగింది.
జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమసేవలు అందించి మంచిపేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసువారిపై ఉండాలని ఎస్పీ,కోరారు.అదేవిధంగా ఎస్పీ జిల్లా,పోలీసుఅధికారులకు,సిబ్బందికి,జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి గారు,వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, సాయదదళ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు,వనపర్తి సీఐ, నాగభూషణరావు, వనపర్తి పట్టణ ఎస్సైలు , జయన్న,రామరాజు,మరియు స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు,నరేష్,శివ కుమార్,రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, సురేందర్,మగ్దూం బారి,సాయుధ దళ సిబ్బంది జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్10 (నిజం చెపుతాం)
గురువారం కలక్టర్ ఛాంబర్ లో వయోజన విద్యా అధికారి, విద్యా అధికారి,డి.పి. ఒ,మున్సిపల్ కమిషనర్, గ్రామీణాభివృద్ధి శాఖ, డిఎంహెచ్వో మరియు ఇంటర్మీడియట్ అధికారులతో వయోజవ విద్య పై సమీక్ష నిర్వహించారు.15 సంవత్సరాల వయస్సు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం న్యు ఇండియా లిటరసీ ప్రోగ్రాం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఇందులో భాగంగా లైన్ డిపార్ట్మెంట్ అధికారులు వాలంటీర్లను,నిరక్షరాస్యులను మ్యాచింగ్ బ్యాచింగ్ చేయాలని సూచించారు.7వ,8వ,9వ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ కుటుంబంలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాసులుగా మార్చాలి.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన స్వయం సహాయక సంఘాల సభ్యులు కనీసం ఐదు నుంచి పదిమంది నిరక్షరాస్యులను తీసుకొని అక్షరాస్యులుగా మార్చాలని జిల్లా కలెక్టర్ సూచించారు.డిగ్రీ చదువుతున్న విద్యార్థులు తమ కుటుంబంలో ఉన్న నిరక్షరాస్యులను, ఇంటిపక్కల ఉన్న నిర్కశారాస్యులను ఈచ్ వన్ టీచ్ వన్ అనే కాన్సెప్ట్ తో నిరక్షరాస్యులకు కనీస విద్యాభ్యాసం చేయించాల్సి ఉంటుంది అన్నారు.వనపర్తి జిల్లాలో 15 సంవత్సరాల వయసు పైబడిన నిరక్షరాస్యులు దాదాపు 17వేల పైచిలుకు ఉన్నారని వారిని కనీస విద్యాభ్యాసాలు నేర్పించి అక్షరాస్యులుగా మార్చి వంద శాతం అక్షాస్యత కలిగిన జిల్లాగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇందుకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వయోజన విద్యా అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, డి.పి.ఒ సురేష్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, డి.ఆర్ డి ఎ అరుణ, మహానంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత తోనే సంపూర్ణ ఆరోగ్యం

**-వి.రజని లోక్ అదాలత్ జిల్లా కార్యదర్శి**




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)మానసిక ప్రశాంతత తోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజిని అన్నారు.గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సు గురించి ఆమె మాట్లాడారు సమాజంలోని ప్రజలు ప్రశాంతత జీవనం గడిపేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు సూచించిన మార్గాన్ని అవలంబించాలని చెప్పారు . ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మోహన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వివిధ అంశాలపై లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సును స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని వివరించారు.ప్రజలు చైతన్యమై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి బి. రవికుమార్ మాట్లాడుతూ చట్టాలను ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే ఇతరులకు వీటి పట్ల ఆసక్తి పెంచాలని సూచించారు సాధించాలన్న తపన ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి కావలసిన సరిపడా నిద్ర, పౌష్టికాహారం,ప్రధానమని వివరించారు. ఆలోచనలను ,భయ ఆందోళనలను అదుపులో పెట్టుకోవాలని, చేస్తున్న పనుల్లో సంతృప్తి పొందాలని, అనాలోచిత విధానాలను విడనాడాలని తద్వారా సమతుల్య ఆరోగ్యం అలవబడుతుంది అన్నారు. మానసిక ఇబ్బందులతో ఉండే వారికోసం ప్రభుత్వం వారికి అవసరమయ్యే సూచనలను సలహాలను ఇచ్చేందుకు ప్రత్యేకంగా14416 టోల్ ఫ్రీ నెంబర్ ప్రవేశపెట్టింది అన్నారు.24 గంటలు అందుబాటులో ఉండే ఈ నెంబర్ అవసరమైన వారు సంప్రదించి వినియోగించుకోవాలని సూచించారు.ఈ సదస్సులో న్యాయమూర్తులు బి.రవి కుమార్, వై.రజిని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మోహన్ కుమార్ యాదవ్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు శ్రీనివాసులు,మల్లేష్, న్యాయవాదుల కోర్టు సిబ్బంది ,లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .సదస్సుల మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వీ రజిని.పాల్గొన్న న్యాయవాదులు కక్షిదారులు కోర్టు సిబ్బంది.

# మానాజీపేట్ సతీష్ ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
భూ సంబంధిత గొడవలలో తీవ్రంగా గాయపడిన ఖిల్లా ఘణపురం మానాజీపేట గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం మహబూబ్నగర్ లోని శ్రీకృష్ణ హాస్పిటల్ లో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడిన ఎమ్మెల్యే బాధితుడు సతీష్ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.తాను ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండదండగా ఉంటానని ఎలాంటి ఇబ్బందిని ఎదుర్కోవాల్సిన అవసరం లేదని బాధితుడికి ఎమ్మెల్యే భరోసా కల్పించారు.అనంతరం ఇదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పర్వతాపురం తిరుపతమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే బాధితురాలికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.ఈ పరామార్శలో సోలిపురం రవీందర్ రెడ్డి ఉన్నారు

# చెక్కుని లబ్ధిదారులకు అందజేసిన నందిమల్ల చంద్రమౌళి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి ఆదేశాల మేరకు మెట్టుపల్లి కి చెందిన ఆరో వార్డు రంగం శాంతమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 60,000/- వేల రూపాయల చెక్కు రావడం జరిగింది. అట్టి చెక్కుని లబ్ధిదారులైనటువంటి రంగం శాంతమ్మకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెక్కు ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది.

# కల్వకుర్తి పట్టణంలో చండీ హెూమం





కల్వకుర్తి పట్టణం ప్రతినిధి అక్టోబర్ 10 ( నిజం చెపుతాం ):-
కల్వకుర్తి పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చండీ హెూమ కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో దారమోని గణేష్,పూరి రమేష్, వట్టేపు కిషోర్,పర్వతాలు గౌడ్ ,సురేష్ గౌడ్ ,రామకృష్ణ ,రవి ,విష్ణు, అల్లుడు కృష్ణ ,శేఖర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి



గోపాల్ పేట్ మండలం రిపోర్టర్ అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
గోపాల్ పేట్ మండల కేంద్రంలో రాంనగర్ కాలనీకి చెందిన హెూలీయ దాసరి వెనగళ్ల సాలెమ్మ భర్త సాయిలు వయసు 55 సంవత్సరాలు అనారోగ్య సమస్యతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి ఉమ్మడి మండల ఇన్చార్జి సత్యశిల్లారెడ్డి ద్వారా గోపాల్పేట్ టౌన్ కాంగ్రెస్ నాయకుల ద్వారా ఓలియా వెనగళ్ళ సాలేమ్మ కొడుకు చిన్న ఎల్లయ్యకు కు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో గోపాల్పేట్ టౌన్ అధ్యక్షుడు శివన్న, టౌన్ ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగశేషు యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతపెల్లి వెంకటయ్య, బ్యాదరీ శాంతయ్య,తెలుగు బాలయ్య, కొంకలి వెంకటేష్,శివాలు,శ్రీరాములు, బైండ్ల భాస్కర్, శ్రీశైలం, కవెల రాములు, సామేలు కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

# సగరుల సామూహిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
ఈ సందర్భంగా గ్రామ మహిళలకు మహాలక్ష్మి పథకం సిలిండర్ల రాయితీ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు.మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మామిడిపళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సల్కెల్లాపూర్ కు బస్సు నడిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలం సల్కెలా పురం గ్రామానికి నూతనంగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సును వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నడుపుకుంటూ గ్రామానికి వెళ్లారు.ఖిల్లా ఘనపురం నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు గ్రామీణ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని ఖిల్లా ఘనపురం మండల ప్రజలు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా వనపర్తి ఆర్టీసీ డిపో నుంచి ఖిల్లా గణపురం సల్కెలాపూర్ మీదుగా హైదరాబాద్ కు బస్సు సర్వీసును ఏర్పాటు చేయించారు.గురువారం బస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తానే స్వయంగా బస్సు నడిపారు.ఎమ్మెల్యేని స్వయంగా బస్సు నడుపుతున్నాడని తెలుసుకున్న ప్రజలు ఎమ్మెల్యే బస్సు నడపడానికి చూసి ఆశ్చర్యోక్తుయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని గ్రామీణ ప్రజలకు రవాణా వ్యవస్థకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# సుస్థిర,సమగ్రాభివృద్ధే ఇందిరమ్మ రాజ్యం

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
పెద్దమందడి,ఖిల్లా ఘణపురం మండలాలతో నూతన వ్యవసాయం మార్కెట్ కమిటీ ఏర్పాటు,డిజిటల్ కార్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు.ఇందిరమ్మ రాజ్యం లో ప్రజల సుస్థిర,సమగ్ర అభివృద్ధే పరమావధిగా పాలన చేస్తున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.గురువారం వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల లో ఎమ్మెల్యే.ఉమ్మడి మహబూబ్ నాగర్ డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిపలు కార్యక్రమాల్లో కలిసి పాల్గొన్నారు.ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో నూతన ప్రాథమిక వ్యవసాయ,సహకార పరపతి సంఘం కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.వెంకటాం పల్లి గ్రామంలో సాగర కమ్యూనిటీ భవనం,ఆగరం గ్రామ ప్రాథమిక పాఠశాల నూతనంగా నిర్మించిన అదనపు గదులను ప్రారంభించారు.మహిళలకు మహాలక్ష్మి పథకం రాయితి సిలిండర్ల ధ్రువపత్రాలను పంపిణీ చేసారు.దేశం గొప్ప పరిశ్రామిక,సామాజిక వేత్త రతన్ టాటా కోరపోవడం బాధకరమన్నారు.మృతి పట్ల నిమిషం మౌనం పాటించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమగ్రాభివృద్ధే పరమావధిగా పాలననందిస్తున్నామని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు.వనపర్తి నియోజకవర్గం లో సుమారు నాలుగు లక్షల జనాభా,దాదాపు మూడు లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు.పెరుగుతున్న జనాభా కానుగూణగంగా రైతుల సౌకార్యార్థం ఖిల్లా ఘనపురం,పెద్ద మందడి మండలలాలకు మరో వ్యవసాయం మార్కెట్ యార్డు ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి సుముఖత చూపారని తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో వానాకాలం సంబంధించి సుమారు 2లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీని నిరవేరుస్తు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామన్నారు.మహిళలను కోటీశ్వరూలుగా చేయాలనీ,మహిళా సంఘాలను బలోపేతం చేసే దిశగా ఆదర్శ్ పాఠశాల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన లో మహిళలను భాగస్వాములను చేసామని,ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ భాద్యత మహిళ సంఘాలకు అప్పగించామన్నారు.గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమిలేదని,కేవలం అభివృద్ధి మాటున అవినీతికి కబ్జాలకి పాల్పడ్డారని ఆరోపించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య వెంకట్రావు, సాయి చరణ్ రెడ్డి, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికైన భారతికి ఘనంగా సన్మానం



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు పీర్లగుట్ట దగ్గర నివసించే నక్కరఘు శ్రీమతి భారతి డి.ఎస్సి ఎస్. జి. టీ పోస్టులో సెలెక్ట్ అయ్యి నిన్న తెలంగాణ ప్రభుత్వం అందించిన నియామక పత్రాన్ని స్వీకరించి త్వరలో ఉపాధ్యాయురాలు కాబోతున్నందుకు వారి ఇంటికి వెళ్లి ఆమెను ఘనంగా సత్కరించిన అఖిల పక్షపక్ష ఐక్యవేదిక నాయకులు.ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల డీఎస్సీలో డిస్టిక్ ఏడవ రాంక్ సాధించిన భారతి కి శుభాకాంక్షలు తెలుపుతు, అలాగే వనపర్తి జిల్లాలో డీఎస్సీలో సెలెక్ట్ అయి ర్యాంకులు సాధించి నియామక పత్రాలు అందుకున్న అందరికీ ఈ సన్మానం ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగుదేశం నాయకులు కొత్త గొల్లశంకర్, బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు అశ్విని రమేష్, శివకుమార్, రమేష్, రాములు,వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను వినియోగించుకోవాలి

**-బాలనాగయ్య లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్**




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
మెరుగైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా తీసుకొస్తున్న చట్టాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తద్వారా సమ సమాజం నిర్మాణం రూపం దిద్దుకుంటుందని లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ బాలా నాగయ్య అన్నారు. గురువారం వనపర్తి పట్టణ సమీపంలో శ్రీనివాస్ పురం గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో పేద, మహిళ ,వృద్ధుల తదితర వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు ప్రవేశపెట్టారని అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా న్యాయవాదులు డి. కృష్ణయ్య ,ఎం. ఆంజనేయులు ,ఎం.రఘు ,సఖి కేంద్ర నిర్వాహకురాలు కవిత మహిళా చట్టాలు గృహహింస, ఫోక్సో, తదితర చట్టాలపై మాట్లాడి అవగాహన కల్పించారు . కార్యక్రమంలో లోక్ అదాల సంస్థ సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విధులతో పాటు,ఆరోగ్యం పైనా దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
గురువారం జిల్లా కలెక్టరేట్లోని ప్రజావాణి హాలులో ఐ డి ఓ సి లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్ ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేసారు. ఆరోగ్యం, దాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను, జీవనశైలి, ఆహారపు అలవాట్లను తెలుపుతూ చక్కటి ప్రెజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని చెప్పారు. నిత్యం వ్యాయామం కోసం కొంత సమయాన్ని కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏదైనా చేయగలమని సూచించారు. ఇప్పుడు మనం అవలంబించే అలవాట్లే వృద్ధాప్యంలో మన ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని చెప్పారు. శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా, మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నిత్య జీవితంలో ఉండే ఒత్తిడులను ఎదుర్కొనేందుకు ఆరోగ్యంగా ఉండటం ఎంతో ముఖ్యమని చెప్పారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,ఇబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**–హర్షగూడ మాజీ సర్పంచ్ పాండు నాయక్.**




మహేశ్వరం, అక్టోబర్ 10 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి: అవేర్ సంస్థ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హర్షగూడ మాజీ సర్పంచ్ పాండు నాయక్ అన్నారు. గురువారం హర్షగూడ గ్రామంలో అవేర్ సంస్థ చైర్మన్ మాధవన్ జీ సహకారంతో కామినేని హాస్పిటల్ వైద్య బృందం హర్షగూడలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవేర్ సంస్థ ప్రతి గ్రామంలో అనేక రకమైన సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అవేర్ సంస్థ పేద ప్రజలకు అనేక వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అవేర్ సంస్థ వైద్య శిబిరంతో పాటు, అనేక రకాల సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. సంస్థ చైర్మన్ మాధవన్ జీ పేదలకు అతి తక్కువ ధరలలోనే వైద్య సేవలను అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామంలో 122 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్, అవేర్ సంస్థ డైరెక్టర్ వరుణ్ , ఎస్టేట్ మేనేజర్ వెంకన్న, కామినేని హాస్పిటల్ పీ ఆ ర్వో దేవేందర్ రావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరుపల్లి లక్ష్మమ్మ మరణం పద్మశాలీలకు తీరని లోటు




తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్.

మహేశ్వరం, అక్టోబర్ 10 నిజం ,న్యూస్ ప్రతినిధి:
చెరుపల్లి లక్ష్మమ్మ మరణం పద్మశాలిలకు తీరని లోటని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ అన్నారు. గురువారం చిట్యాల గ్రామంలో చెరుపల్లి లక్ష్మమ్మ (97) ఆమె భౌతిక కాయానికి ఆయన కుమారుడు చంద్రకాంత్ తో కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీల హక్కుల కోసం ఆమె ఎన్నో పోరాటాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆమె మరణం తెలంగాణ సమాజంతో పాటు, పద్మశాలీలకు తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ తండ్రి పురుషోత్తమ్ రెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న కేఎల్ఆర్



మహేశ్వరం, అక్టోబర్ 10 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:
గురువారం హైటెక్స్ లో జరిగిన నలమాద పురుషోత్తమ్ రెడ్డి దశదిన కర్మలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని భగవంతుని కేఎల్ఆర్ ప్రార్థించారు.
ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుసూదన్ రావు, వెంకటేష్ గౌడ్, ధన్ రాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటాకు ఘన నివాళులు




మహేశ్వరం, అక్టోబర్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:
భరతమాత సంరక్షకుడు భారత దిగ్గజ పారిశ్రామికవేత్త క్రీ.శే రతన్ టాటా కు మన్ సాన్ పల్లి చౌరస్తాలో మహేశ్వరం బీజేపీ నాయకులు ఘన నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బస్వా పాపయ్య గౌడ్, అయిల్ల యాదయ్య గౌడ్, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు టీ.యాదీశ్ , మండల అధ్యక్షులు మాధవచారి , డబిల్ గూడ బూత్ అధ్యక్షులు ఉపేందర్, బీజేవైఎం నాయకులు బి. మాధవ్, వెంకటేష్ గౌడ్ , బొర్రా మహేష్ , మంత్రి విజయ్ , శ్రీను , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా.. పంచాయతీ కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ




– పంచాయతీ అభివృద్ధిలో కార్మికుల పాత్ర చాలా కీలకం
– మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా

చేవెళ్ల, అక్టోబర్ 10 (నిజం న్యూస్) :
చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న 7 మంది కార్మికులకు దసరా పండుగ కానుకగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా గురువారం నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధిలో కార్మికుల పాత్ర చాలా కీలకమన్నారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా పనిచేసి పంచాయతీ ప్రజలకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. గ్రామంలో ప్రతినిత్యం శ్రమిస్తూ, గ్రామంలో చెత్త, చెదారని శుభ్రపరిచి గ్రామ పారిశుధ్యం కోసం నిరంతరం కృషిచేస్తున్న కార్మికులకు తమ వంతు సాయంగా నూతన దుస్తులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సజనశ్రీ, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి అలంకరణలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు



మహేశ్వరం, అక్టోబర్ 10 నిజం, న్యూస్ ప్రతినిధి:

గురువారం దుర్గ దేవి అలంకరణ లో శ్రీ రాజరాజేశ్వరీ అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం ,దుర్గ దేవి సహస్ర నామార్చన శ్రీ దుర్గ దేవి హెూమం, ( దుష్ట నరదృష్టి దోష నివారణకు ) మంత్ర పుష్పమ్,తీర్ధ ప్రసాద వితరణ సాయంత్రం శ్రీ దుర్గ దేవి దేవి సహస్రనామ కుంకుమార్చన, మంగళహారతి మంత్ర పుష్పమ్,తీర్ధ ప్రసాద వితరణలు నిర్వహించారు. పూజ కార్యక్రమం లో అన్నదాతలు గా తుక్కుగూడ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్ దంపతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చేర్మన్ అల్లే కుమార్ ,మాజీ చెర్మన్స్ పోతర్ల సుదర్శన్ యాదవ్, నరేష్ ,మిదింటి సురేష్ , ఆలయ ఈఓ మురళి కృష్ణ అర్చకులు వీరేశం, రాజు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగా వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు







అల్లాదుర్గం అక్టోబర్ 10 (నిజం చెపుతాం)
అల్లాదుర్గం మండలంలోని అన్ని గ్రామాలల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు భక్తి శ్రద్ధ లతో అంగరంగ వైభవంగా జరుపున్నారు.ప్రపంచమంతా పూలతో దేవుణ్ణి పూజిస్తే, పూలనే దైవంగా పూజించే ఏకైక పండుగ.. బతుకమ్మ. తంగేడు, గునుగు, పట్టుకుచ్చులు, బంతి, చామంతి.. ఇలా అన్ని రకాల పూలతో బతుకమ్మ ను అందంగా పెర్చుతారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేల జరుపుకునే పూల పండుగ నే బతుకమ్మ.పెత్తర అమావాస్య రోజు ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు మొదలై,దుర్గాష్టమి రోజు, అంటే సద్దుల బతుకమ్మతో ఈ బతుకమ్మ ఉత్సవాలు ముగుస్తాయి.సద్దుల బతుకమ్మ, అన్ని బతుకమ్మలకంటే చాలా ప్రత్యేకంగా ఉంటుంది.ఎనిమిది రోజులకు కొలువుగా,తొమ్మిదో రోజున తయారుచేసే బతుకమ్మ చాలా పెద్దగా ఉంటాయి.ఇదే రోజు దుర్గాష్టమి పండుగను జరుపుకుంటారు.ఈ ఏడాది అష్టమి,నవమి ఒకే రోజున వస్తున్నాయి.కాబట్టి సద్దుల బతుకమ్మ రోజున ఎన్ని రకాల పూలు దొరికితే,అన్ని రకాల పూలు పేర్చి ఎత్తైన బతుకమ్మను తయారుచేస్తారు. గునుగు పూలకు రంగులు అద్ది పెద్ద బతుకమ్మతో పాటు చిన్న బతుకమ్మ కూడా తయారు చేస్తారు. పసుపుతో గౌరీ దేవిని చేసి పూజ చేస్తారు. అమ్మవారిని పూజించిన తరువాత, మహిళలు ఒకరికొకరు పసుపు రాసుకుంటారు.తొమ్మిదో రోజు జరిగే సద్దుల బతుకమ్మను చూసేందుకు గ్రామస్థులందరూ ఒకచోట చేరుతారు.మహిళలు అందరూ ఉదయం నిద్రలేచి, ఇల్లంతా శుభ్రం చేసుకుని ప్రకృతిలో దొరికే పూలన్నింటిని తెచ్చుకుంటారు.తాంబూలం తీసుకుని అందులో అన్ని రంగుల పూలను వరుసలుగా పెర్చుతారు.కొందరు వలయాకారంలో అమర్చిస్తే, మరికొందరు గోపురం, స్తూపం ఆకారంలో పెర్చుతారు . గునుగు పూలకు రంగులు అద్ది వాటిని ఉపయోగిస్తారు.ఒక్కొక్క వరుస పూలను అమర్చడం ద్వారా మధ్యలో ఆకులను వేస్తూ బతుకమ్మను తయారుచేస్తారు.తర్వాత, దాన్ని పూజ గదిలో పెట్టి ధూపం, దీపంతో పూజ చేస్తారు. సద్దుల బతుకమ్మ రోజున ఐదు రకాల వంటలతో నైవేద్యాలు పెడతారు.పెరుగన్నం, చింతపండు పులిహోర, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, నిమ్మకాయ అన్నం అమ్మవారికి సమర్పిస్తారు.దీనితో పాటు చక్కెర, నువ్వులు, పెసరపప్పు కలిపి, బతుకమ్మ ఉత్సవం సాయంత్రం సమయానికల్లా ఏ వీధి చూసినా బతుకమ్మలు కనువిందు చేస్తాయి.ప్రతి ఒక్కరూ తమకు కావలసిన బతుకమ్మలను తీసుకుని వస్తారు.వీటిని ఒక చోట పేర్చిచుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తారు.తొమ్మిది వరుసలుగా చేసే బతుకమ్మ చూసేందుకు అందరూ ఎంతో ఉత్సాహంగా ఉంటారు.బతుకమ్మలతో పాటు ఆడవాళ్ళు కూడా తామేమీ తక్కువ కాదంటూ పట్టు చీరలు కట్టి,ఆభరణాలు ధరించి మెరిసిపోతారు.ఆడవాళ్ళు తల మీద బతుకమ్మలు పెట్టుకుని,ఊరి మధ్యలో లేదా చెరువు సమీపంలో తీసుకువెళ్లి పెట్టుతారు.వాటి చుట్టూ చేరి ఆటపాటలాడుతారు.చీకటి పడే వరకు అందరూ ఆనందంగా గడుపుతారు.అనంతరం,పోయి రావే బతుకమ్మ అంటూ, వెంట తీసుకువచ్చిన బతుకమ్మను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేస్తారు.తర్వాత,వెంట తెచ్చుకున్న నైవేద్యాలను ఒకరికొకరు పంచుకుంటారు.

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను సత్కరించిన రెడ్ క్రాస్ జాయింట్ సెక్రెటరీ జే.యం మిషేక్



దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్10 (నిజం న్యూస్): పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని అమరవీరుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించు రక్తదాన కార్యక్రమం అక్టోబర్ 21జిల్లా హెడ్ కోటర్లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను జిల్లా రెడ్ క్రాస్ యూనియన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అందుకు ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ ఎందరో ప్రాణాలను నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరు రక్తం దానం చేసే విధంగా అవగాహన కల్పిస్తూ మంచి కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం రెడ్ క్రాస్ జాయింట్ సెక్రెటరీ జేయం మిషేక్ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ సాగర్ , రెడ్ క్రాస్ జాయింట్ సెక్రెటరీ జేయం మిషేక్ , యం.సి మెంబర్స్ గోనూరు యాదగిరి జిల్లా రెడ్ క్రాస్ యూత్ కమిటీ మెంబర్ శ్యామ్ , కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డు, ఆర్.బి నగర్ లో సుద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 10(నిజం చెపుతాం)
భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక రవీంద్ర భారతి కాలనీ 35వ వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి, రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సుద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మహిళలంతా తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో అన్ని రంగుల పువ్వులతో బతుకమ్మ తయారుచేసి వాడు మహిళలు అందరితో కలిసి గౌరమ్మ ఆట పాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు

## డీఎస్సీలో సత్తా చాటి ఉపాధ్యాయులుగా అక్కచెల్లెలు



అల్లాదుర్గం అక్టోబర్ 10 (నిజం చెపుతాం )
అల్లాదుర్గం. డీఎస్సీ ఫలితాల్లో సత్తా చాటి ఎస్జిటి ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించారు. అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల స్వప్న, సువర్ణ లు డీఎస్సీ నోటిఫికేషన్ మొదటి ప్రయత్నంలోనే మంచిర్యాంకుతో అర్హత సాధించి ఎస్ జి టి టీచర్లుగా ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు దుర్గయ్య, తల్లి పూలమ్మ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసు నుండి కష్టపడే తత్వం కలిగిన అక్కాచెల్లెళ్లకు ప్రభుత్వ ఉద్యోగం పొందడంతో బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందిస్తున్నార వీరు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

## పెద్ద సద్దుల బతుకమ్మ పండుగ



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజ0 న్యూస్ అక్టోబర్ 10
నర్సింగ్ రావు పల్లి గ్రామంలో పెద్ద సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా సంబరాలు చేసుకుంటూ మహిళలు ఆడబిడ్డలు అక్క చెల్లెలు ఒక్క పొద్దు తోటి భక్తిశ్రద్ధలతో 5 తీర్ల పువ్వుల బతుకమ్మ గునుక పువ్వు తంగేడు పువ్వు గుమ్మడి పువ్వు బంతి పువ్వు చామంతి బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సంబరాలు చేశారు
గ్రామ పెద్దలు అజయ్ రెడ్డి సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ సాయిలు రమేష్ గౌడు మాజీ ఉపసర్పంచ్ విట్టల్ రెడ్డి ఎస్సీ సెల్ కన్వీనర్ జిల్లా అధ్యక్షులు జగన్ మాజీ మండల్ వైస్ ఎంపీపీ పండరి మస్కూరి గణేష్ గైని సునీల్ గ్రామ పెద్దలు యువకులు బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకున్నారు.

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో! బంగారు బతుకమ్మ ఉయ్యాలో!!

**–గతంలో గ్రామాలకే పరిమితమైన ఈ బతుకమ్మ పండుగ ప్రస్తుతం కండంతరాలు దాటుతుంది.**
**–అన్నలు, తమ్ముళ్లు తీరొక్క పువ్వులను సేకరించి తమ తల్లికి, అక్కలకు, చెల్లెళ్లకు ఇచ్చి బతుకమ్మలను పేరుస్తారు.**
**–రంగురంగుల పూలతో చూడ ముచ్చటగా కనిపించే బతుకమ్మలను మహిళలు తీసుకువెళ్లి చుట్టూ చేరి “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాల బంగారు బతుకమ్మ ఉయ్యాల”అని పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో గడుపుతారు.**
**–ప్రత్యేక తెలంగాణ సాధించడంలో ఈ బతుకమ్మ ప్రముఖ పాత్ర వహించింది అనడంలో సందేహం లేదు.**
**–జిల్లా కలెక్టరేట్లో ఆనందోత్సాహాల మధ్య ఉద్యోగ మహిళా మణులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మలను పేర్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు.**
**–తొమ్మిది రోజులు జరిగే ఈ బతుకమ్మ పండుగ ఎంగిలిపూలతో మొదలై బతుకమ్మ పండుగ తో ముగుస్తుంది.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10,( నిజ0 న్యూస్).
తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది రోజులు మహిళలు జరుపుకునే అతి పెద్ద పండుగ ఈ బతుకమ్మ పండుగ. తంగేడు, గునుగు, తామర పూలు, మందార పూలు, బంతిపూలు, చామంతి పూలు, గుమ్మడి పూలు వివిధ రకాల పూలను సేకరించి మొదటిరోజు ఎంగిలిపూల పండుగ చేస్తూ ప్రతిరోజు తీరక్క నైవేద్యాలతో తొమ్మిది రోజులు గౌరీ మాతకు పూజలు చేస్తూ తొమ్మిదవ రోజు తొమ్మిది రకాల నైవేద్యాలు పెడుతూ శుద్ధితో బతకమ్మను పేరుస్తారు. తెలంగాణ ప్రజలు బతుకమ్మను తమ ఇంటి ఆడపడుచు గా భావిస్తారు. ఈ బతుకమ్మ పండుగకు ఆడపడుచులందరూ తమ సొంత ఊర్లకు వచ్చి తొమ్మిది రోజులు ఈ పండగ కుటుంబ సభ్యులతోకలిసిజరుపుకుంటారు. తొమ్మిదో రోజు బతుకమ్మలను రంగురంగుల పూలతో పేర్చి సాయంత్రం పట్టణంలోని మహిళలు అందరూ తమ శిరస్సులపై బతుకమ్మలను పెట్టుకొని ఆనందోత్సవాల మధ్య డప్పు చప్పులతో బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువుల వద్దకు వెళ్లి చుట్టూ బతుకమ్మలను పెట్టి మహిళా మణులు అందరూ చుట్టూ చేరి “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో” అంటూ పాటలు పాడుతూ , ఆనందోత్సవాల మధ్య గడుపుతారు. అనంతరం బతుకమ్మలను నీటిలో వదిలే స్తూ “పోయి రావే బతుకమ్మ మళ్లీ రావే బతుకమ్మ అంటూ” పాటలు పాడుతూ బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేస్తారు. అనంతరం తమతో తెచ్చుకున్న 11 రకాల ప్రసాదాలను పంచుతారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ సంవత్సరం బతుకమ్మ పండుగను కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మహిళా ఉద్యోగులు అత్యంత ఆకర్షణీయంగా బతుకమ్మలను పేర్చి కోలాటాలు వేస్తూ పాటలు పాడుతూ ఆనందంగా ఈ బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.

